



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 21-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 142 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మహిళా భద్రత కోసమే

# దిశ యాప్

- ఆత్మస్థైర్యంతో ఎంతటి ఆపదనైనా ఎదుర్కోవచ్చు
- దిశ యాప్ ద్వారా అఘాయిత్యాల నుండి బయడపడవచ్చు
- మహా రాష్ట్ర బృందానికి వివరించిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి
- సీఎం జగన్‌ను కలిసిన 'మహా' అధికార బృందం





అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'దిశ' చట్టం గురించి అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన మహారాష్ట్ర ప్రత్యేక అధికారుల బృందం గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశమయింది. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన అధికారుల బృందం సీఎం జగన్‌ను కలిసి దిశ చట్టం గురించి అడిగి తెలుసుకుంది.

ఈ సందర్భంగా సీఎం జగన్ ఆ బృందానికి దిశ చట్టం గురించి వివరించారు. సీఎం జగన్‌ను కలిసిన బృందంలో మహారాష్ట్ర హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్, డీజీపీ సుబోత్ కుమార్, అదనపు సీఎస్‌తో పాటు మరో ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులు ఉన్నారు.

ఈ సమావేశంలో ఏపీ మంత్రులు మేకతోటి సుచరిత, తానేటి వనిత, డీజీపీ గౌతమ్ సవాంగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీలం సహాని, దిశ స్పెషల్ ఆఫీసర్ దీపిక, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---



### ప్రకాశం జిల్లా వరప్రదాయిని, జీవధార

# వెలిగొండ పూర్తి లక్ష్యం

- ప్రాజెక్ట్ పనుల పరిశీలన
- జూన్‌నాటికి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల
- పనుల పురోగతిపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

ఒంగోలు: ప్రకాశం జిల్లాతోపాటు కడప, నెల్లూరు జిల్లాల్లో 4,47,300 ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్ట్ పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు. పెద్దదోర్నాల మండల పరిధిలోని కొత్తూరు వద్ద జరుగుతున్న పనులను ఆయన గురువారం పర్యవేక్షించారు. ప్రాజెక్ట్ మొదటి టన్నెల్, రెండో టన్నెల్ లోపలికి వెళ్లి పనులను పరిశీలించి, ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రకాశం జిల్లా వరప్రదాయని, జీవధార

తరువాయి 2లో..

## ఈ నెల 24న జగనన్న వసతి దీవెన

- విజయనగరంలో 'దిశ' ప్రారంభం
- మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం : జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 24న విజయనగం జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని జిల్లా నుంచి ప్రారంభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విజయనగరం పర్యటనలో భాగంగా.. నూతనంగా ఏర్పాటు చేస్తున్న దిశా

తరువాయి 2లో..

---

# శత శాతం అధికార భాష అమలు చేయాలి

- ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండాలి
- తెలుగు భాష అమలులో విశాఖపట్నం జిల్లా ప్రధమ స్థానం
- రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

విశాఖ సిటీ: తెలుగు భాష అమలు చేయడంలో ఉత్తరాంధ్రలో విశాఖపట్నం జిల్లా ప్రధమ స్థానంలో ఉందని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో అధికార భాష అమలు అవుతున్న తీరుపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల్లో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులోనే ఉండాలని, తెలుగు భాష అమలులో శత శాతం ఉండాలని ఆయన వివరించారు. అన్ని శాఖలు తమ తమ కార్యక్రమాలకు ముద్రించే పిలుపులను తెలుగులోనే ముద్రించాలని పేర్కొన్నారు. ప్రగతి నివేదికలు తెలుగులోనే ఉండాలని తెలిపారు. విశిష్టమైన వ్యక్తులు ఈ జిల్లాలో నడయాడారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు భాష పాలనా భాషగా అమలులో ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ఉండాలని 48 వేల పాఠశాలల తల్లితండ్రుల కమిటీలు ప్రభుత్వానికి లేఖలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త జిఓ వలన తెలుగు సబ్జక్టు ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. తెలుగు మీడియం చదువుకోవాలనుకొనే వారి కోసం ప్రభుత్వం మండలానికి తెలుగు పాఠశాలను ఏర్పాటు చేస్తుందన్నారు. పాఠశాలకు వెళ్లి చదువుకొనేందుకు విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా రవాణా



సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. జిల్లాలో ఆయా శాఖలు నూటికి నూరు శాతం అధికార భాషను అమలు చేసినవి 16 శాఖలు, 90 శాతం అమలు చేసినవి 9, 80 శాతం అమలు చేసినవి 4, 60 శాతం అమలు చేసినవి 14, 0 శాతం అమలు చేసినవి 5 శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని శాఖలు తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నప్పటికీ వాటిని తెలియజేయలేకపోయారని, వాటిని సరిచేసి రిపోర్టు పంపాలని ఆయన తెలిపారు. అటవీ శాఖ, కార్మిక శాఖ, రహదారులు మరియు కొన్ని శాఖలు సమావేశానికి హాజరు కానందు వలన ఆ శాఖలకు నోటీసులు జారీ చేయవలసినదిగా జిల్లా కలెక్టర్‌కు

తరువాయి 2లో..

## రైతు భరోసా కేంద్రాలు విప్లవాత్మక వ్యవస్థ

**వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు**



కాకినాడ : రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు ఒక విప్లవాత్మకమైన వ్యవస్థగా మారనున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తరువాయి 2లో..







## పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

గొలుగొండ : పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు కొత్త మల్లం పేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు జి.దేవి తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. పదో తరగతి విద్యార్థి మరిశా వినయ్‌కుమార్, 9వ తరగతి పి.చరణ్‌సాయి, బి.వెంకటలక్ష్మి ఎంపికయ్యారన్నారు. వీరంతా ఈ నెల 24, 25 తేదీల్లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో జరిగే పోటీలకు హాజరవుతారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సరోజిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయుటకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

### ఉత్సవ కమిటీ వినతి

అనంతగిరి : మహాశివరాత్రి సందర్భంగా బొర్రా గుహల వద్ద జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉత్సవ కమిటీ ఉంది దూరం ప్రాంతాల నుండి వచ్చే భక్తులను ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అలాగే హొటల్స్ యాజమాన్యం కూడా భక్తులకు అసౌకర్యం కలిగించకుండా మోటర్ యూనియన్ నాయకులు కూడా దూర ప్రాంతాలకు వెళ్లే భక్తులను సురక్షితంగా గమ్యాలకు చేర్చాలని జాతరలో మద్యం అమ్మ కూడదని ఉత్సవ కమిటీ తెలిపారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఇవ్వడమే లక్ష్యం

### గొలుగొండ ఎంపిడిఓ డేవిడ్‌రాజు



గొలుగొండ : అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని గొలుగొండ ఎంపిడిఓ డేవిడ్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌లను నియమించడం జరిగిందన్నారు. వీరి ద్వారా ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా సచివాలయం కార్యదర్శులు వేగవంతంగా సర్వే చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గతంలో బిసి కార్పొరేషన్ ద్వారా 12 మందికి వస్తువులు మంజూరు కాగా ఆరుగురుకి మాత్రమే మిషన్‌లు వచ్చినట్లు ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరికి సత్కారం



అనకాపల్లి : సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరికి ఉత్తమ సేవా అవార్డు లభించింది. గత పది (2010- 2020) సంవత్సరాలలో ఎన్నో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు గాను ఎన్టీఆర్ బ్లడ్ ట్రస్ట్ వారు గుర్తించి చిరు సత్కారం చేయడం జరిగింది.... హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి నారా భువనేశ్వరి విచ్చేసి అవార్డు అందించారు, ఎన్టీఆర్ బ్లడ్ ట్రస్ట్ వారికి ఈసందర్భంగా కోరిబిల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిరెడ్డిపాలెంలో జాతీయ ఉపాధి హామీ రోడ్డు పనులు ప్రారంభం

### - జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము



సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలో భాగమేనా ఆదిరెడ్డిపాలెం గ్రామంలో పంట పొలాలకు వెళ్లే నాలుగు గ్రావెల్ రోడ్డుకు 15 లక్షల 40 వేల రూపాయలు ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో గురువారం వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటన రాము ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా రోడ్లు వేస్తున్నారు. ఒక్కొక్క రోడ్డుకి 4 లక్షల 85 వేల రూపాయలు నిధులు కేటాయించామన్నారు ఈ కార్యక్రమంలో కోటాన కోటయ్య, గొంప దేముడు, బైయలపూడి దేముడుబాబు, కోటన రాంబాబు, ఏపీవో సత్య నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పరమేశ్వర రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, ఒబిసి ప్రమోషన్లపై ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేయండి



మాట్లాడుతున్న ఈరెల్లి చిరంజీవి

నర్సీపట్నం : వైసిపి, టీడీపీ ఎంపిలు ఎస్సీ, ఎస్టీ, ఒబిసి ప్రమోషన్లపై పార్లమెంట్‌లో పోరాటం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నం డివిజన్ పరిధిలో కెవిపిఎస్ డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కలెక్టర్ కార్యా లయం వద్ద నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసి ఉద్యోగాలు ప్రమోషన్లు ప్రాథమిక కాదని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పై కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వరకు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 26న జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వారంతా హాజరు కావాలన్నారు. వెనుకబడిన వర్గాల వారు ప్రమోషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం అని చెప్పడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

దళితుల భూములు లాక్కోవడం ప్రభుత్వం మానేయాలని, అలాగే 72 జిఒను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరీష్ నూకరాజు, అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న భారత ప్రభుత్వ టూరిజం డైరెక్టర్ జెనరల్ మీనాక్షి శర్మ



సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనా రసింహ స్వామివారిని భారత ప్రభుత్వ టూరిజం డైరెక్టర్ జెనరల్ మీనాక్షి శర్మ ఐఎయస్ గరువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ అధికారులు ఘనస్వాగతం పలకగా తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామి వారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారులుస్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రపంచ సాంఘీక న్యాయ దినోత్సవం సందర్భంగా లీగల్ లిటరసీ క్యాంప్

పెద్దాపురం : మండల న్యాయ అధికార సంస్థ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ ఆదేశాల మేరకు 'వరల్డ్ డే ఆఫ్ సోషల్ జస్టిస్' (ప్రపంచ సాంఘీక న్యాయ దినోత్సవం) సందర్భంగా వడ్లమూరు పంచాయితీ కార్యాలయంలో గురువారం లీగల్ లిటరసీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఉదయం 11గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్.విశాలాక్షి, పానల్ లాయర్, పారా లీగల్ వాలంటీర్లు బి.సూర్యనారాయణమూర్తి, నూతలపాటి అప్పలకొండ, కె.వి.వి.లక్ష్మి, కుంచె నానిబాబు, జి.నాగలోవ, పంచాయితీ సెక్రటరీ పి.నాగేశ్వరరావు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వివిధ చట్టాలపై ఈ క్యాంపులో అవగాహన కల్పించడం జరిగింది. కంటే వీర రాఘవ, దేవళ్ళ సతీష్, చల్లా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీఎస్సార్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవం



విశాఖపట్నం : రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌కె.బీచ్ వద్ద మహాశివరాత్రి ఉత్సవం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా కోటి శివలింగాలకు మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమయ్యే ఉత్సవాల్లో టిఎస్సార్ పాల్గొని స్వయంగా భక్తులచే అభిషేకాలు చేయిస్తారు. శుక్రవారం ఉదయం 8.35 గంటలకు విఘ్నేశ్వర పూజ, పంచకాటక పఠనం, వేద పఠనం 9గంటలకు పాదరస లింగేశ్వరునకు విభూదితో అభిషేకం, అనంతరం అభిషేక విభూది సముద్రంలో నిమజ్జనం, విశిష్టత కలిగిన దక్షిణావృత శంఖ పూజ, 9.35 గంటల నుండి పంచామృతం, సుగంధ ద్రవ్యాలు, ఫల రసాలతో స్వామి వారికి, కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు మహా కుంభాభిషేకం జరగనుంది. మధ్యాహ్నం స్వామి వారి కల్యాణం, హోమం, పూర్ణాహుతి జరగనుంది. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం కానున్న ఆధ్యాత్మిక సభలో ఆధ్యాత్మిక, రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొంటారు. ఈ సభలో విశాఖ శారదాపీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీర్వచనంతో శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామికి సత్కారం జరగనుంది.

**ఆకట్టుకోనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

ఆధ్యాత్మిక సభ వేదికపై బెంగళూరుకు చెందని ప్రభాత్ కళవిదరు బృందంచే 'విజయనగర వైభవం', 'శ్రీరామ పట్టాభిషేకం', నృత్య రూపకాలు ఆకట్టుకోనున్నాయి. శృతి సామ్నవి శాస్త్రీయ నృత్యాలు, బి.ఎ.నారాయణ, విశాఖ భగవతి బృందం ఆధ్యాత్మిక గీతాలు, గుమ్మడి గోపాలకృష్ణ పద్య పఠనం ప్రేక్షకులను ఆకట్టుకోనున్నాయి.

మొదటి పేజీ తరువాయి

## శత శాతం అధికార భాష అమలు చేయాలి

సూచించారు. అధికార భాష అమలులో ఉత్తరాంధ్రలో విశాఖపట్నం ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు కూడా అధికార భాష అమలులో బాగానే ఉన్నాయని ఆయన వివరించారు.

జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ఎక్కడున్నా తెలుగు భాషను మరువ కూడదని, తెలుగు భాష అమలుకు అధికార భాష సంఘం ఎనలేని కృషి చేస్తుందన్నారు. అన్ని శాఖల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగు భాషలోనే ఉండేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

అధికార భాషా సంఘం సభ్యులు బాసిరెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల్లో తెలుగు భాష తప్పని సరిగా ఉండాలని వివరించారు. అధికార భాషా సంఘం సభ్యులు సిహెచ్. సుబ్బారావు మాట్లాడుతూ ఆయా శాఖల్లో తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

అధికార భాషా సంఘం సభ్యులు శరత్ జ్యోత్స్నారాణి మాట్లాడుతూ తెలుగు మాతృ భాషను ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. ఇతర భాషలను నేర్చుకున్నప్పటికీ మన మాతృ భాషను మరువకూడదని చెప్పారు.

ఈ సమావేశంలో తెలుగు భాషా పరిశీలనా అధికారి లక్ష్మీ కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. శ్రీదేవి. విశాఖపట్నం ఆర్డిఓ పెంచల కిషోర్. డిఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, డిపిజీ గోవిందరావు, ఎక్సైజ్ ఉప కమీషనర్ శ్రీనివాసరావు, డ్వామా పిడి సందీప్, డిఇఓ లింగేశ్వర్ రెడ్డి, బి.సి సంక్షేమ ఉప సంచాలకులు తనూజారాణి, మహాలక్ష్మి, తదితర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా వరప్రదాయిని, జీవధార వెలిగొండ పూర్తి లక్ష్యం

అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇందులో భాగంగా జూన్‌కల్లా ఒకటో సొరంగం నుంచి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటోంది. ప్రాజెక్ట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనే తలంపుతో సీఎం జగన్ ఇవాళ వెలిగొండ ప్రాజెక్టను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ వద్దే జిల్లా ఉన్నతాధికారులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో 23 మండలాల పరిధిలో 3,36,100 ఎకరాలకు సాగునీరు, వైఎస్సార్ జిల్లాలోని రెండు మండలాల పరిధిలో 27,200 ఎకరాలు, నెల్లూరు జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో 84వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. మూడు జిల్లాలకు కలిపి 15.25 లక్షల మంది జనాభాకు తాగునీరు అందించేందుకు ప్రాజెక్టు డిజైన్ తయారు చేశారు.

## రైతు భరోసా కేంద్రాలు విప్లవాత్మకమైన వ్యవస్థ

ఆలోచనల నుంచే ఈ రైతు భరోసా వ్యవస్థ పుట్టిందని, పక్కనున్న పొరుగు రాష్ట్రాలు కూడా పని తీరుపై ఆరా తీయడం గొప్ప విషమమని పేర్కొన్నారు. జాతీయ స్థాయి వ్యవసాయశాఖలో ఉన్న అధికారులు, కొన్ని కేంద్ర సంస్థలు రైతు భరోసా కేంద్రాలను అభినందించినట్లు తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల రైతు భరోసా కేంద్రాలు వస్తాయి. ఏజెన్సీలో ఉన్న మండలాల్లో రెండో దశలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల మధ్య అనుసంధానం, సమన్వయం ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీని కోసం జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, వ్యవసాయ శాఖ జెడి కన్వీనర్‌గా జెసీతో పాటుగా అన్ని శాఖల అధికారులు సభ్యులుగా ఒక కమిటీ నియమించామని పేర్కొన్నారు. దీని వల్ల క్షేత్ర స్థాయిలో రైతుకు అవసరమైన నాణ్యమైన సేవలు అందుతాయని భావిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఒక కమిటీని కూడా నియమించామని, దీనికి వ్యవసాయ శాఖ ప్రత్యేక సీఎస్ ఛైర్మన్‌గా ఉంటారని కన్నబాబు తెలిపారు.

***కంది, శనగ రైతులకు శుభవార్త***

ఈ సందర్భంగా కంది, శనగ రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు శుభవార్త చెప్పారు. ఈ-కర్షక్ నమోదు లేకపోయినా కందులు, శెనగలను రైతుల నుంచి కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ ను ఆదేశించామన్నారు. రాష్ట్రంలో మార్క్ ఫెడ్ ద్వారా 98 కందుల కొనుగోలు కేంద్రాలు, 100 శెనగల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, గతంలో ఈ పంటలు ఈ-కర్షక్‌లో నమోదు అయితే కాని కొనుగోలు చేసేవారు కాదన్నారు. కాగా ఆ అవసరం లేకుండానే కందులు, శెనగల ఉత్పత్తులను ఆఫ్‌లైన్ ద్వారా కొనుగోలుకు అనుమతిస్తామని, కాకపోతే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి నుంచి రైతులు లెటర్ తీసుకురావల్సి ఉంటుందని తెలిపారు.

## ఈ నెల 24న జగనన్న వసతి దీవెన

పోలీస్ స్టేషన్‌ను సీఎం జగన్ ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అదే విధంగా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు జిల్లాలో ప్రజా చైతన్య యాత్రను ఎందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర మంత్రిగా పని చేసిన అశోక్ గజపతిరాజు జిల్లాకు ఏ పరిశ్రమని తీసుకోచ్చారో చెప్పాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలనే గత ప్రభుత్వం మూసి వేశారని దుయ్యబట్టారు. పరిశ్రమలను ఏ విదంగా కాపాడుకోవాలో.. ఉపాది ఉద్యోగాలు ఏలా కల్పించాలో తమ ప్రభుత్వానికి తెలుసని హితవు పలికారు. ఏవరిని మభ్య పెట్టడానికి టీడీపీ నేతలు యాత్రలు చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

## మట్టపల్లి చలమయ్యకు ఘన నివాళులు




విశాఖ, వన్‌టౌన్ ప్రాంతం, శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ.. విశాఖ అన్నదాత, ప్రముఖ సంఘ సేవకులు స్వర్గీయ మట్టపల్లి చలమయ్య తృతీయ సంస్కరణ సభ ఘనంగా జరిగింది. సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, మట్టపల్లి చలమయ్య తనయుడు. సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని.. ప్రార్థించారు. ఈ సందర్భంగా...శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో భారీగా సేవా కార్య క్రమాలు చేపట్టారు. పెద్దల చేతుల మీదుగా నిరుపేద కుటుంబాలక బియ్యం బస్తాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిపారు. నిరుపేదలకు వస్త్రాలు, విద్యార్థులకు.. పుస్తకాలు, స్కూలు బ్యాగులు అందజేశారు. ఆకలితో బాధపడే లక్షలాది మంది అన్నార్తులకు అన్నం అందించిన. 'మహా అన్నదాత మట్టపల్లి చలమయ్య అని కొనియాడారు. ఉత్తరాంధ్రాలోని అనేక అనాధ శరణాలయాలకు, వృద్ధ ఆశ్రమాలకు ఎన్ని బస్తాలు కావాలంటే అన్నీ బస్తాల నాణ్యమైన బియ్యాన్ని అందించేవారని గుర్తు చేశారు. అన్నదానంతో పాటూ సేవా కార్యక్రమాలకు ఆర్తి సాయం అందించిన మహనీయుడని శ్లాఘించారు. వివేకానంద అనాధ ఆశ్రమానికి ఆయన అందించిన చేయూత అజరామరం అని అన్నారు. ఆయన కుమారుడు హనుమంతరావు కూడా అనార్తుల ఆకలి తీరుస్తూ తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తున్నారని కొనియాడారు. ప్రేమ సమాజం కార్యదర్శి జగన్నాధం, డీఎస్.అగర్వాల్, ఎంఎస్ఎన్. పాత్రుడు, సూరాడ అప్పారావు, బండారు గజపతి స్వామి, ఎంవి. రాజశేఖర్, వాసుపల్లి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పోర్టుల ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలి

విశాఖపట్నంః మేజర్ పోర్టుల కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా గురువారం పోర్టు మెయిన్ గేటు (సీహార్స్ జంక్షన్) వద్ద యునైటెడ్ పోర్టు&డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి యునైటెడ్ పోర్టు & డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి వి.ఎస్. పద్మనాభ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి 2.11 లక్షల కోట్లు సమీకరించాలని, మేజర్ పోర్టుల్లో అధిక లాభాలు ఆర్జిస్తున్న ఏదో ఒక పోర్టును కార్పొరేట్ మరియు ప్రైవేటీకరణ చేయాలని చెప్పడం జరిగిందన్నారు. పోర్టులు మిగుల ఆదాయంతో నడుస్తున్నాయి. ఇటువంటి కీలకమైన మేజర్ పోర్టులను కారుచౌకగా విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్మాలని చూడటం దుర్మార్గమన్నారు. మేజర్ పోర్టులను మొదట కార్పొరేషన్‌గా మార్చి తరువాత పోర్ట్ అధారిటీ చట్టం ఉపయోగించి ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలుగా మార్చాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేసింది. ఫలితంగా కార్మికులు రోడ్డున పడుతున్నారు. మతం, కులం విద్వేసాలు రెచ్చగొట్టి ప్రజలు, కార్మికుల ఐక్యతను దెబ్బతీసి బిజెపి తన అసలు ఎజెండాను చక్కబెట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మణరావు, బి.జగన్, కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, త్రినాధ్ రావు, వి.రామలిగేశ్వర రావు తదితరలు పాల్లొన్నారు.

# పట్టణ ప్రజలజీవనాభివృద్ధి పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం

## ఏపీ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం: పట్టణ ప్రజల జీవనాభివృద్ధి పెంపొందించడానికి తగు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇచ్చిన ఆదేశములకు అనుగుణంగా మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధిశాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి మరియు క్రిందస్థాయి సిబ్బంది కృషి చేయాలని, దీనికి ప్రభుత్వ పరంగా అధికారులకు, సిబ్బందికి అండదండలుంటాయని ఆంధ్రప్రదేశ్ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. జివిఎంసి ప్రధాన కార్యాలయపు సమావేశపు మందిరంలో ఎ.పి పురపాలక, పట్టణాభివృద్ధిశాఖకు చెందిన ఉన్నతాధికారులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు తూర్పుగోదావరి జిల్లాల మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగు, పట్టణ ప్రణాళిక, మెప్మా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి బొత్స మాట్లాడుతూ, పట్టణాల్లో గల పేదలకు ప్రభుత్వం టిడికో ద్వారా మంజూరు చేయబోయే గృహములకు లబ్దిదారుల ఐచ్ఛికాన్ని (ఆప్షన్) తీసుకొని వాటికి అనుగుణంగా 430 అడుగులు, 365 అడుగులు, 300 అడుగుల ప్రాధాన్యత వివరములను ప్రభుత్వానికి అందచేయవలెనని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుమడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని 4 జిల్లాల కమిషనర్లను, ఇంజనీరింగ్ అధికారులను కోరారు.

పట్టణ ప్రణాళిక శాఖ యొక్క పనితీరును సమీక్షిస్తూ, 4 జిల్లాలో పెండింగులు ఉన్న 46% బి.పి.ఎస్ అప్లికేషన్లు త్వరితగతిన పరిష్కరించాలని పట్టణ ప్రాంతాల్లో స్వీకరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని పట్టణ ప్రాంతాలలో వాణిజ్య, నివాసపు నిర్మాణాల ఏర్పాటుకు గాను వ్యక్తుల నుండి వచ్చిన ప్లానులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగచేయకుండా మంజూరు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

పురపాలక మరియు పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు మాట్లాడుతూ, శాఖలోని అన్ని విభాగాల ఉన్నతాధికారుల నుండి క్రింద స్థాయి సిబ్బంది వరకు అంకితభావంతో పనిచేయాలని, పురపాలక శాఖకు ఎటువంటి చెడ్డపేరు తీసుకు రావద్దని, తప్పుడు పద్దతులు అవలంబించవద్దని హితవుపలికారు.

కమిషనర్ మరియు డైరక్టరు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విజయకుమార్ జి ఎస్ఆర్కెఆర్ మాట్లాడుతూ పురప్రాంతాలలో ప్రభుత్వం మంజూరు చేసే గృహములకు గాను అర్హుల జాబితాను కమిషనరులు, మెప్మా సిబ్బందితో తగు జాగ్రత్తగా పరిశీలన చేయించి, ధృవీకరించి సమర్పించాలని, అనర్హులు ఉంటే వారి పేర్లను జాబితానుండి తొలగించాలని ఆదేశించారు. రాబోయే వేసవి ఎద్దడిని ఎదుర్కోనేందుకు కమిషనర్లు తగు ప్రణాళికలతో సిద్దం కావాలని, ప్రజలకు నీటిఎద్దడి కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఇంకనూ సమావేశంలో ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ వి.చంద్రయ్య, పట్టణ ప్రణాళిక శాఖ డైరక్టరు జె.రాముడు, ఎపిటిడ్కో మేనేజింగు డైరక్టరు మరియు పలువురు ఉన్నతాధికారులు, అయా విభాగాలలో జరుగుచున్న పనుల పురోగతిని వివరించారు. కొన్ని జిల్లాలలోని కమిషనర్లు పలు ప్రశ్నలు అడిగి వారి వారి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు.

# గ్లకోమాతో వచ్చే అంధత్వ నివారణపై పరిశోధనలు

## గీతంలో సిసిఎమ్‌బి ప్రధానశాస్త్రవేత్త వెల్లడి



సాగర్‌నగర్: ప్రపంచ వ్యాప్తంగా గ్లకోమాతో 70 మిలియన్ల జనాభా శాశ్వత అంధత్వానికి గురవుతున్నారని, దీనిని నివారించి కంటి చూపు తీసుకు రావడానికి పరిశోధనలను జరుపుతున్నట్లు సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్, బయాలజీ (సిసిఎమ్‌బి) ప్రధాన శాస్త్రవేత్త, శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహితా డాక్టర్ ఘనశ్యామ్ స్వరూప్ వెల్లడించారు. గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధకుల దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సాధారణంగా 48 శాతం మంది క్యాటరాక్ట్ వల్ల కంటి చూపు కోల్పోయిన వివిధ మార్గాల ద్వారా తిరిగి చూపును తెప్పించవచ్చునని, అయితే గ్లకోమా కారణంగా చూపు కోల్పోయిన వారికి శాశ్వత అంధత్వానికి దారితీస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని బాలలలో ఇది జన్యుపరమైన సమస్యగా ఉందన్నారు. ఈ సమస్యను నివారించి గ్లకోమాకు చికిత్సను అందించేందుకు ఎల్.వి.ప్రసాద్ నేత్రాలయం మరియు సిసిఎమ్‌బి జరుపుతున్న పరిశోధనలలో కొంత మేరుకు ప్రగతి సాధించామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న మరొక శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్రవేత్త ప్రొఫెసర్ కె.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోని 50 శాతం ఔషధాలు ప్రకృతి నుంచి తయారయినవేనని తెలిపారు. తమ ప్రయోగ శాలలో జరుగుతున్న అధ్యయనాలను ఆయన వివరించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను సన్మానించారు. ప్రాథమిక శాస్త్రాలు నుంచే ఇంజనీరింగ్, నానోటెక్నాలజీ, బయోటెక్నాలజీ వంటివి ఆవిర్భవించాయని పేర్కొన్నారు. గీతం విశ్వవిద్యాలయం పరిశోధనలకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు మాట్లాడుతూ తమ ఇనిస్టిట్యూట్ ద్వారా రూ.11 కోట్ల రూపాయల విలువైన పరిశోధనా ప్రాజక్టులు అమలలో ఉన్నాయన్నారు. నానో టెక్నాలజీలో పరిశోధనలకు పేటెంట్ హక్కులు పొందామన్నారు. గీతం ప్రధాన శాస్త్రవేత్త ఎమ్.వి.కె.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి నుంచి ఎన్నో పాఠాలను నేర్చుకోవచ్చునని, పరిశోధకులకు శాస్త్రీయ ధృక్పధంతో పాటు భౌతిక మరియు ఆధ్యాత్మిక దృష్టి అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంలో ప్రతి అంశాన్ని ప్రశ్నించి, సమాధానం కోసం అన్వేషిస్తే కొత్త విషయాలు వెలుగు లోకి తీసుకురావచ్చునన్నారు. కార్యక్రమం కన్వీనర్ ప్రొఫెసర్ ఎమ్.అనితా, కో-కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా సునీల్ దద్దీచి, సీనియర్ ప్రొఫెసర్‌లు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశోధకులకు నిర్వహించిన పోస్టర్ పోటీలో విజేతలకు శాస్త్రవేత్తలు సర్టిఫికేట్‌లు అందించారు.

## సమత కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలు

విశాఖ సిటీః ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సమతా కళాశాలలో మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి కళాశాల విశ్రాంత అధ్యాపకులు డా. రెహమాన్ మాట్లాడుతూ మన రాజ భాష హిందీ అని, మన దేవ భాష సంస్కృతం అని, మన మాతృభాష తెలుగు అని, ఈ మూడు భాషలు మనకు ఎంతో అవసరమని ఉద్యోగరీత్యా మనకు ఆంగ్ల భాష అవసరం అని తెలియజేశారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర మాట్లా డుతూ మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు.

తరువాత కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మాతృభాషలో విద్యనభ్యసించినప్పుడే పరిపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసుకోగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెకండ్ లాంగ్వేజ్ అధ్యాపకులు డాక్టర్. ఎల్. శ్రీదేవి, డాక్టర్ బి. రాజేష్ కుమార్, బి.విశాలాక్షి, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ జి. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిశ యాప్‌పై అవగాహన సదస్సు



మధురవాడః ఆత్మస్థైర్యంతో ఎంతటి ఆపద నుండైనా స్త్రీలు తమను తాము రక్షించుకోవచ్చు అని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కొరకు రూపొందించిన దిశ యాప్ ఎలా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన సదస్సును మహా విశాఖ 5వ వార్డు శ్రీ వెంకటేశ్వర విద్యా పీఠ్ మరియు డైట్ కళాశాల విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమాన్ని వార్డు మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి లక్ష్మీ రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైని డి.ఎస్.పి యస్. శిరీష మాట్లాడుతూ మహిళలు మరియు బాలికల భద్రత కొరకు రూపొందించిన దిశా మొబైల్ యాప్ ఆపదలో ఉన్న స్త్రీలకు ఈ యాప్ వజ్రాయుధం లాంటిదని, సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు నుండి మహిళలు సులభంగా ఎలా దిశా యాప్ ద్వారా రక్షణ పొందాలో విద్యార్థులకు ఆమె వివరించారు.

విద్యార్థులకు దిశ యాప్ వినియోగంపై సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఎం పాలెం పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలి



విశాఖపట్నం: జివిఎంసి లో స్మార్ట్‌సిటీ పథకము క్రింద మంజూరు చేసిన పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జివిఎంసి కమిషనరును కోరారు. వి.ఎం.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో ఆయన విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావుతో కలసి, జిల్లా కలెక్టరు, జివిఎంసి కమిషనర్, విఎమ్. ఆర్.డి.ఎ కమిషనర్ మరియు జివిఎంసి ఇంజనీరింగు విభాగపు ఉన్నతాధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జివిఎంసి కమిషనర్ వారు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకము క్రింద మంజూరు చేసిన వివిధ పనులు ఏఏ స్థాయిల్లో ఉన్నయో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు వివరాలు తెలిపారు. దీనికి స్పందిస్తూ మంత్రి త్వరితగతిన స్మార్ట్‌సిటీ పథకపు పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వం నుండి ఏమైనా ఆదేశాలు గాని అవసరమైనచో, తగు ప్రతిపాదనలు చేయమని జివిఎంసి కమిషనరుకు సూచించారు. ఈ కార్యక్రమములో వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణం రాజు శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన, విఎం ఆర్‌డిఏ కమిషనర్ కోటేశ్వరరావు, విఎంఆర్ డిఏ అదనపు కమిషనర్ డా. మనజీర్ జిలానీ సామూన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి సర్కిల్‌లోగల ఎస్‌బిఐ ఉద్యోగుల ఫుట్‌బాల్ పోటీలు

- ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు
- ఉద్యోగులలో శారీరక, మానసిక ఉల్లాసానికే పోటీలు




విశాఖపట్నం: దేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంక్ అయినటువంటి భారతీయ స్టేట్ బ్యాంక్ తన ఉద్యోగులకు, దేశీయ వ్యాప్తంగా ఉన్న అన్ని సర్కిల్స్‌కు, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడానికి సిద్ధమైంది. ఈ పోటీలు రాష్ట్ర విభజనానంతరం ఎస్.బి.ఐ. అమరావతి సర్కిల్స్‌కు లోబడియున్న విశాఖపట్నం నగరం ఎంపిక కాబడినది. ఈ పోటీలు 24 ఫిబ్రవరిన ప్రారంభమై 28 వరకు నిర్వహించబడతాయి. ప్రారంభపు మ్యాచ్ ఫిబ్రవరి 24న రైల్వే గ్రౌండ్స్ నందు జరుగును. ఈ పోటీలన్నింటినీ నిర్వహించడానికి ఎస్.బి.ఐ. పరిపానా విభాగం సిద్ధమైంది. ఉద్యోగులో శారీరక మరియు మానసిక ఉల్లాసం పెంపొందించే విధంగా బ్యాంక్ తగు చర్యను ఎప్పటికప్పుడు తీసుకుంటూ వస్తోంది. ఈరోజుల్లో బ్యాంక్ అనేది ప్రజా జీవితంలో ముఖ్యమైన భూమికను పోషిస్తోంది. ఎస్.బి.ఐ. తన ఉద్యోగును పని ఒత్తిడి, పని భారము అనే వాటినుండి దూరం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వస్తోంది. ఈ పోటీలో పాల్గొనడానికి దేశంలో ఎస్.బి.ఐ.కి 17 సర్కిళ్ళు నుండి ఉద్యోగు ఈ సుందర నగరానికి వస్తున్నారు. ఆట పోటీ డ్రాను మాడ్యూల్ డి.జి.ఎమ్. సత్యనారాయణ ప్రసాద్ చేతుమీదుగా తీయటం జరిగింది. ఉద్యోగులను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరూ ప్రొద్దున లేవగానే నడకతో దినచర్యను ప్రారంభించవసిందిగా, ఎంతోకొంత సమయాన్ని వ్యాయామానికి వెచ్చిస్తూ సమయం చూసుకొని ఏదో ఒక ఆటని కూడా ఎంచుకోవాలని, తద్వారా తమ తమ ఆరోగ్యాన్ని దృఢంగా కాపాడుకోవాలని కోరడం జరిగింది.

బ్యాంకు ఈ ఆర్ధిక సంవత్సరంలో కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా శ్రీ వరహా క్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి భక్తుల సౌకర్యార్థం సుమారు 20 లక్షల రూపాయల విలువగల బస్సును మరియు తూర్పు కనుమలో ఉన్నటువంటి మారుమూల గ్రామాకి చెందిన విద్యార్థుకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు కృషి చేస్తున్న ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబల్ సొసైటీకి నాలుగు లక్షల డెబ్బై వేల వితరణ ఇవ్వడం జరిగింది. అలాగే పది లక్షల విలువగల ఆంబులెన్స్‌ను ఐటిడిఎ, సీతమ్మపేట వారికి వితరణ ఇవ్వడమైనది.

ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లైన దుర్జయ్ కుమార్ బ్రహ్మ, దెబాషిష్క, రుజనాథ ధల్ మరియు జాతీయ స్థాయి ఆటగాళ్లైన ధనాల్‌కుమార్ మరియు స్టీఫెన్ డేవిడ్ వంటి ఎస్.బి.ఐ. ఆటగాళ్ళు పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి.జి.ఎం. సత్యనారాయణ ప్రసాద్, (హెచ్.ఆర్) ఎమ్.ఎన్. క్రిష్ణ, (జనరల్ బ్యాంకింగ్) బధరీనాథ్, పి.ఆర్.ఓ. రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతి



సాగర్‌నగర్: సుప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్త శాంతి స్వరూప్ భట్నాగర్ జయింతి ఉత్సవాలను గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆవరణలోని భట్నాగర్ విగ్రహం వద్ద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, గీతం ప్రధాన శాస్త్రవేత్త ఎమ్.వి.కె.వి.ప్రసాద్, సిసిఎమ్‌బి శాస్త్రవేత్త డాక్టర్ జి.స్వరూప్ తదితరులు పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపడానికి ఏటా శాంతి స్వరూప్ భట్నాగర్ జయంతిని ప్రముఖ శాస్త్రవేత్తల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. దేశంలో సైన్సు కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. కార్య క్రమంలో సీనియర్ ప్రొఫెసర్‌లు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/19-20/130**

1. ఎన్‌డి(వి) వద్ద సిఎస్ఎఫ్ఓ డిపార్టుమెంటు యొక్క బూమ్ బారియర్స్ ఒక సంవత్సరం పరిధిలో డిజిటల్ సీల్డ్ టెండర్లు ద్వారా కఠినమైన ఇ-ప్రొక్యూరు మెంటు పద్ధతి ద్వారా ఎఎంసిలో 10కి ఎన్‌ఓసిలో ఆహ్వానించబడ్డాయి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 13,100/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 26 ఫిబ్రవరి 2020/1030 గం.లకు **సిఎస్ఎఫ్ఓ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **07 మార్చి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0258/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/19-20/107**

1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు నోరా విశాఖపట్నం వద్ద తోటల నిర్వహణ కోసం ఒక సంవత్సరపు కాలం కోసం సేవలను అవుట్ సోర్సింగ్ కొరకు ఆహ్వానించబడ్డాయి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 71,500/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 26 ఫిబ్రవరి 2020/1030 గం.లకు **నోరా విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **07 మార్చి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0257/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ ఎబిఇఆర్/18-19/309**

1. ఎన్‌డి(వి) వద్ద వైయు డిపార్ట్‌మెంట్ కొరకు ఎన్‌ఓఎస్‌లో ఐదు సేకరణ కోసం అన్ని క్రేన్లలో సురక్షిత లోడ్ సూచికలు ఇ-ప్రొక్యూర్మెంట్ పద్ధతి ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,16,800/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 27 ఫిబ్రవరి 2020/1030 గం.లకు **వైయు విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **07 మార్చి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (ఆర్‌పి)**
**davp 10702/11/0256/1920**

విజయభాను

## సంపాదకీయం

### బోడో పోరాటం

ఏదేమైనా స్వాతంత్ర్యోద్యమకాలం నుంచి ఈశాన్య భారతం కుంపటిలా రాజుకుంటూనే ఉన్నది. లుక్ ఈస్ట్ పేరిట ఆ రాష్ట్రాలన్నింటినీ అభివృద్ధిబాటలో నడిపించి వేర్పాటువాదాలకు కళ్లెం వేస్తానని మోదీ చెప్పుకొచ్చారు. అభివృద్ధితోనే హింసను, వేర్పాటువాదాన్నితుదముట్టిస్తానని అన్నారు. కానీ ఒక్క అసోంలో చేసిన ప్రయత్నమే విఫల ప్రయోగంగా కనిపిస్తున్నది. ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి వ్యాపార సంబంధాల కోసం రాకపోకలకు సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలి. అలాంటి స్వేచ్ఛకు ఆటంకంగా ఇన్నర్ లైన్ పర్మిట్ మారుతుందనటంలో సందేహం లేదు. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిస్థాపనకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు మరింత అశాంతికే ఊతమిచ్చేవిధంగా ఉంటున్నాయా అంటే, అవుననే సమాధానం వస్తున్నది. తాజాగా అసోంలో తలపెట్టిన అంతర్గత అనుమతి (ఇన్నర్ లైన్ పర్మిట్) మరింత వివాదాస్పదమవుతున్నది. దీనిప్రకారం భారత్‌లోని ఇతర ప్రాంతాల నుంచి అసోంలోకి ప్రవేశించాలన్నా స్థానిక పాలనాధికారుల అనుమతి అవసరమని ఇన్నర్‌లైన్ పర్మిట్ చెబుతున్నది. అసోం ఒప్పందంలోని ఆరవ ప్రకరణను అమలు చేసేందుకుగాను కేంద్రం తీసుకుంటున్న చర్యల్లో ఈ ఇన్నర్‌లైన్ పర్మిట్ విధానాన్ని తెస్తూ, దాని విధివిధానాలు, అమలు కోసం కేంద్రప్రభుత్వం ప్రత్యేక కమిటీని కూడా నియమించింది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో ఇప్పటికే సామాజిక సమూహాల మధ్య కనిపించని కంచెలు మొలుస్తున్నాయి. మైనారిటీలంతా తీవ్ర అభద్రతకులోనై సీఏఏ, ఎన్నార్సీలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. తాజాగా అసోం విషయంలో కేంద్ర నిర్ణయం మిగతా దేశం నుంచి వేరుచేస్తూ నేరుగా కనిపించే కంచెనే వేస్తున్నది. ఇన్నర్‌లైన్ పర్మిట్ విధానం కారణంగా అసోం పూర్తిగా ప్రత్యేక ప్రాంతంగా అవతరించబోతున్నది. దేశంలోని ఇతరప్రాంతాల నుంచి అసోం వెళ్లాలంటే అనుమ తి అవసరమని చెప్పటం మరో రూపంలో వీసా కావాలని నిబంధన పెట్టడం లాంటిదేనని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మరోవైపు అసోంలోని వివిధ ఆదివాసీ సమూహాల మధ్య కూడా మరిన్ని అనుమానాలకు తావిచ్చేవిధంగా కేంద్రప్రభుత్వ విధానాలున్నాయని ఆగ్రహిస్తున్నారు. ఈశాన్యభారతంలో ముఖ్యంగా అసోంలో శాంతి నెలకొల్పేందుకు కేంద్రం గత నెల జనవరి 27న అసోంలోని వివిధ వేర్పాటువాద నేతలతో శాంతి ఒప్పందం కుదుర్చుకున్నది. గతంలో కన్నా భిన్నంగా ఈసారి అసోంలో ప్రాబల్యం కలిగిన యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ఉల్ఫా), బోడో, కర్బీ పోరాటకారులు కూడా ఒప్పందంలో భాగస్వాములు కావటం గమనా ర్హం. అయితే తాజా ఒప్పందంతో ఆయా ప్రాం తాల్లోని గిరిజనులు, వారి ఆకాంక్షలపై ఆధారప డి, వారి అనుమానాలు తీర్చేవిధంగా కేంద్రం విధాన నిర్ణయాలుంటే బాగుండేది. కానీ కేం ద్రం వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్‌లో జరిగే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఆయా గిరిజన సమాజాలను సంతృప్తిపర్చే చర్యలకే ప్రాధాన్యం ఇచ్చిం ది. బెంగాళీలు అధికంగా ఉన్న బరాక్ లోయలో ఉన్న 15 అసెంబ్లీ సీట్లు, బోడోలాండ్ టెరిటోరియల్ ఏరియా డిస్ట్రిక్ట్స్ (బీటీఏడీ) ఏర్పాటుతో 12 సీట్లు, కర్బీలు అధికంగా ఉన్నప్రాంతంలోని ఐదు సీట్లు గెల్చుకునేందుకు పావులు కదిపింది తప్పితే సమస్య పరిష్కారం కోసం కాదనే విమర్శలు ఊపందుకుంటున్నాయి. బీటీఏడీతో బోడోల ఆధిపత్యంతో మిగతా ఆదివాసీ తెగలకు అస్తిత్వ సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. అసోంలోని వివిధ గిరిజన తెగల జీవనపరిస్థితులు, వారి సంస్కృతిక నేపథ్యం, ఆవాసస్థితులపై ఆధారపడి కేంద్రం స్వయంప్రతిపత్తి ప్రాంతాల ను (జిల్లాలను) ప్రకటించి ఉంటే బాగుండేది. కానీ కేవలం ఓట్ల రాజకీయం కోసం ఆయా ప్రాం తాల్లో కృత్రిమంగా విభజనరేఖలు గీయటం మరిన్న సమస్యలకు కారణమయ్యే పరిస్థితి ఉన్నది. ముఖ్యంగా కొక్రాఝర్, చిరాగ్, బక్సా, ఉదల్‌గురి జిల్లాల్లో బోడోలు 46 శాతంగా ఉంటారు. వీరి కి ఎస్టీ ప్రతిపత్తి కలిగించవద్దని కర్బీలు డిమాండ్ చేస్తున్నారు. అలా కల్పించినట్లయితే, వారు తమ ప్రాంతాలపై రాజకీయాధిపత్యం చెలాయిస్తారని ఆందోళన చెందుతున్నారు. నిజానికి అసోం ఓ మినీ ఆదివాసీ ప్రపంచం. 33 జిల్లాలతో ఉన్న అసోంలో 14 గుర్తింపు పొందిన మైదాన గిరిజన సమూహాలున్నాయి. 15 పర్వత ప్రాంత ఆదివాసీ తెగలు, మరో 16 షెడ్యూల్డ్ క్యాస్ట్ సమూహాలున్నాయి. ఈ అన్నితెగలు, సమూహాల మధ్య దశాబ్దాలుగా రాజకీయ, ఆర్థిక ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. ముఖ్యంగా 80వ దశకంలో ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్, ఉల్ఫా నేతృత్వంలో స్థానికేతరులకు వ్యతిరేకంగా సాగిన పోరాటం చరిత్రాత్మకమైనది. ఉద్యమాన్ని నిర్వహించిన విద్యార్థినేతలు నేరుగా కాలేజీ హాస్టళ్ల నుంచి అసెంబ్లీకి వెళ్లి పాలనాధికారాలు చేపట్టారు. దాంతోనైనా అసోం శాంతిబాటన పడుతుందని ఆశించినవారికి అడియా సే మిగిలింది.

## అక్రమ అరెస్టులు సరైనవి కావు

**జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి**



భీమునిపట్నం : భీమిలి అర్బన్ టీడీపీ అధ్యక్షుడు గంటానూకరాజు గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు ఆహ్వానించడానికి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఇంటికి వెళితే మంత్రి నూకరాజు పై సంస్కార హీనంగా ప్రవర్తించి పోలీసులచే అరెస్ట్ చేయించడంను జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంటా నూకరాజు మీద వ్యక్తి గతమైన కక్షతో మంత్రి పోలీసులతో అక్రమ అరెస్ట్ చేయించారని చెప్పారు. ఇలాంటి అరెస్టులు సరైనవి కావని మీరు ప్రజల నాయకులని, పార్టీ నాయకులు కాదని గుర్తు చేసుకోవాలని, ఎవరైనా వివిధ సమస్యల కోసం మిమ్మల్ని కలవడానికి వస్తుంటారని తెలుగు దేశం పార్టీ రాకూడదని నిర్ణయించుకున్నారా అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు బొండా రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పింఛన్లను పునరుద్ధరించాలి : దాడి జయవీర్



అనకాపల్లి : తొలగించిన అర్హత కలిగిన ఫించన్లను పరిశీలించి పునరుద్దరించాలని వై.యస్.ఆర్.సి.పి. నాయకులు దాడి జయవీర్ కోరారు. బుధవారం అనకాపల్లి జోనల్ కమీషనర్ ఆఫీస్ నందు వృద్దాప్య, వితంతువు, వికలాంగులకు చెందిన తొలగించినా ఫించన్లు ను ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్క దరఖాస్తును పరిశీలించి నిరుపేదలకు ఏ ఒకరికి అన్యాయం జరగకుండా పెన్షన్ దారులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని అధికారు లను కోరారు. స్వయంగా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులు నుండి తగిన సమాచారాన్ని సేకరించారు. జగన్ అన్న ప్రభుత్వం నిరుపేదలకు ఆసరాగా ఉంటున్నారని, ఈ ప్రభుత్వం లో ఏ విధంగా పేదలకు అన్యాయం జరగకూడదు అని ఆయన అధికారులను కోరారు. ఆయన సూచనల మేరకు అధికారులు స్పందించి దరఖాస్తులును పూర్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ టిపిఆర్ఓ రమేష్, 18వ సచివాలయం అడ్మిన్ రమా, 19 వార్డు ఇంఛార్జి పి.యస్.కె.నాయుడు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మహిమాన్విత పుణ్యక్షేత్రం.. అప్పికొండ సోమేశ్వరాలయం

**-మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు**
**-స్వామి దర్శనానికి లక్షల్లో భక్తులు వస్తారని అంచనా**
**-సర్వాంగ సుందరంగా ఆలయ పరిసరాలు**



గాజువాక: దశాబ్దాల చరిత్ర కలిగిన అప్పికొండ సోమేశ్వర క్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతోంది. ఉత్తరాంధ్రలోనే పేరుగాంచిన ప్రాచీన శైవక్షేత్రం(చిన్న కాశీ)గా పిలవబడే ఈ ఆలయానికి ఏళ్ల నాటి చరిత్ర ఉంది.చోళుల కాలానికి చెందిన ఈ మహిమాన్విత పుణ్యక్షేత్రం లో ఏటా మహా శివరాత్రి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

సాగరతీరానికి అత్యంత చేరువలో ఉన్న పరమశివుని సన్నిధికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించు కుంటారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, జీవీఎంసీ, పోలీసు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. క్యూ లైన్ల ఏర్పాటు,ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేశారు.

## 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

**- 800 లీటర్ల బెల్లపుఊటధ్వంసం**
**- ఇద్దరు ముద్దాయిలు అరెస్టు**

పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఎంఆర్‌కె దాస్ వారి ఆధ్వర్యంలో జగ్గంపేట రంగం పేట మండలంలలో దాడులు నిర్వహించగా జె. కొత్తూరు గ్రామ పరిధిలో కేసుబోయిన లోవరాజు అను ఒక వ్యక్తిని 10లీటర్ల సారాయితో మర్రిపూడి లో పీతా నూకరాజు అను వ్యక్తిని సారాయి కాపుకు తయారు గాఉన్న 800 లీటర్ల బెల్లపు ఊట తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది..

2 కేసులు నమోదు చేసి సదరు ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ కు పంపించడమైనది. ఈ దాడుల్లో పెద్దాపురం ఎంఆర్‌కె. దాస్ జె.విజయ కుమార్ కె. తాతారెడ్డి. మరియు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## డివైడర్ పైకి దూసుకుపోయిన కారు



కంచరపాలెం: ప్రమాద వశాత్తు అదుపు తప్పి ఒక కారు డివైడర్ పైకి దూసుకుపోయింది . ప్రమాదానికి సంబందించి కంచరపాలెం స్థానికులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి . తాటిచెట్లపాలెం కూడలి నుండి బిర్లా కూడలి వైపుగా వెళ్తున్న కారు ధర్మానగర్ జాతీయ రహదారి వద్దకి వచ్చే సమయంలో ముందు వెళ్తున్న సైకిలిస్ట్ ను తప్పించే క్రమంలో కారు రహదారిని అనుకొని ఉన్న డివైడర్ పైకి దూసుకుపొయింది . ఎవరికి ప్రమాదం జరగకపోవడంతో అంత ఊపిరి పిల్చుకున్నారు . విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు . ప్రమాదానికి కారణమైన కారు ఒక పోలీస్ అధికారిదిగా సమాచారం

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



మధురవాడః ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పీఎం పాలెం సి.ఐ.ఏ రవి కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహా విశాఖ నాలుగో వార్డు పరిధి ఓజోన్ వ్యాలి సమీపంలో ఓ వ్యక్తి చెట్టుకి ఉరి వేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అటుగా వెళ్ళిన స్థానికులు గమనించి స్థానిక పీఎం పాలెం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సిఐ రవికుమార్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలు, వివరాలను సేకరించారు. దీనిలో భాగంగా మృతికి గల కారణాలు ఎలా ఉన్నాయి. నాల్గవ వార్డు పరిధి, సేవ నగర్ జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీకి చెందిన డి. కిషోర్ (45), అనే వ్యక్తి ఇంట్లో ఆర్థిక సమస్యలు తట్టుకోలేక గత నాలుగు రోజులుగా మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య డి సృజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ట్రైనీ డీఎస్పీ ఎస్. శిరీష ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ విధానాలు, విద్యా, ఉపాధిపై సెమినార్



విశాఖ సిటీః ప్రభుత్వ విధానాలు - విద్యా, ఉపాధి అన్న అంశం పైన సెమినార్ ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో గురువారం జరిగింది. సెమినార్‌కు ముఖ్యఅతిధిగా డివైఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అభయ్ ముఖర్జీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అభయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి విద్యకి సరిపడా కేటాయింపులు బడ్జెట్‌లో చేయకపోవడం సిగ్గుచేటన్నారు. యుజీసీని ప్రభుత్వం మూతవేయడానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. యూనివర్శిటీలలో ఫీజులు పెంపుని వ్యతిరేకిస్తూ విద్యార్ధులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.రమేష్ మాట్లాడుతూ 1968లో కొఠారీ కమీషన్ చెప్పినట్లు విద్యకి జిడిపిలో 6శాతం, కేంద్ర బడ్జెట్‌లో 11%, రాష్ట్ర బడ్జెట్‌లో 35% నిదులు కేటాయించాలని చెప్పినా నేటికీ బడ్జెట్‌లో నిదులు కేటాయించడంలేదని అన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. సూర్యారావు మాట్లాడుతూ విద్యార్దులకు సరిపడినన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి రాజు, అద్యక్షుడు మహేష్, నగర నాయకులు గణేష్, రాము, సుధ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాద్యక్షుడు కె సురేష్, నగర కార్యదర్శి నాయుడు, అద్యక్షులు ప్రభుదాసు, గౌతమ్ తదితరులు నాయకత్వం వహించారు. పెద్ద ఎత్తున విద్యార్ధులు, యువత పాల్గొన్నారు.

## దివ్యాంగుని ఔదార్యం



అచ్యుతాపురం : దివ్యాంగుడు యజ్జల యర్రయ్యకు శ్రీ స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షుడు మేరుగు నూకరాజు తన సొంత నిధులతో చేతి కర్రను గురువారం అందజేశారు . గతంలో కూడ యర్రయ్యకు ఆయన తన సొంత నిధులతో కృత్రిమ కాలును అందజేశారు . దివ్యాంగుడైన మేరుగు నూకరాజు దివ్యాంగల సమస్యలపై స్పందిస్తూ వారికి సహకారం , ప్రోత్సాహం అందిస్తున్నారు .

## బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



మధురవాడ : అనంతరం సాంఘిక సంక్షేమ వసతి గృహం కూడా సందర్శించారు. విద్యార్థులు తినే భోజనాన్ని మరియు వసతులు ఎలా వున్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉండాల్సిన హాస్టల్ వార్డెన్లు లేకపోవడం పై జెసి ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం పేదపిల్లలకు నాణ్యమైన భోజనం, వసతి తో కూడిన విద్యను అందిస్తున్నప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పడుతున్నాయి. పిల్లలని పర్యవేక్షించాల్సిన వార్డన్ పూర్తి స్థాయి లో అందుబాటులో లెక్కపోవడం వలన రానున్న 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు సంయక్తమవడం కావడం కష్టమని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలుపై తగిన సుచనులు ఇచ్చారు

మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి స్వతంత్ర నగర్ లో గురువారం సాయంత్రం ఇంటి వద్దకు ఇసుక కార్యక్రమాన్ని జెసి ఎల్ శివ శంకర్ ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇసుక పాలసీలో కొన్ని మార్పులను తీసుకొచ్చింది. గతంలో రీచ్‌ల వద్దకు వెళ్లి ఇసుకను తీసుకొచ్చే విధానం నుంచి సమీప ప్రాంతంలో ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసి అక్కడి నుంచి ప్రజలు తీసుకెళ్లేలా మార్పులు చేసింది. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి ఇంటి వద్దకే ఇసుకను తరలించేందుకు శ్రీకారం చుట్టింది. గత నెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ విధానం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో ఈ విధానం గురువారం నుంచి అమలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రస్తుతం విధానంతో వినియోగదారులు ఇసుక కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా నిర్మాణాలు జరిగే ప్రాంతానికి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## నేడు హజ్రత్ ఖాజా గరీబ్ చందనోత్సవ వేడుకలు



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ మజీద్ -ఆల్ - ఖాదిర్ ఆధ్వర్యంలో హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ షరీఫ్ చాదర్ చందనోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు మస్జిద్ కమిటీ సభ్యులు తెలియజేశారు . కార్యక్రమంలో బాగంగా వేకువ జామున ఖురాన్ పఠిస్తామన్నారు .

మద్యాహ్నం ప్రత్యేక నమాజు ఆచరించి సాయంత్రం మర్రిపాలెం తదితర ప్రాంతాల్లో చందన ర్యాలీ నిర్వహిస్తామని అనంతరం రాత్రి మస్జిద్ ప్రాంగణంలో ఫాతేహా నిర్వహిస్తామని అనంతరం కాలనీ వాసులకి దావత్ నిర్వహిస్తామని తెలియజేశారు. వేడుకల్లో భాగంగా మజీద్ కు విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు.

**నటీనటులు కావలెను**

ఫిబ్రవరిలో షూటింగ్ జరిగే టెలిఫిల్మ్ & షార్ట్ ఫిల్మ్‌లో నటించేందుకు నూతన నటీనటులు కావలెను. ఆసక్తిగల వారు ఫోటోలతో సంప్రదించగలరు.

**72889 19468**



**CHANGE OF NAME**

I, DURGA SUDHA (Old Name) W/o DURGA SURYANARAYANA, Residing at 8-92A, DURGA SILK PALACE, MAIN ROAD, GARIVIDI, VIZIANAGARAM, AP changing my name from DURGA SUDHA (OLD Name) to DURGA KUMARI (New Name) W/o DURGA SURYANARAYANA henceforth I am being called as DURGA KUMARI (New Name) for all purposes.



**పాసుపోర్టు పోయినది**

పోలిమురి సురేష్ అను నేను 06/01/2020తేదీన పరవాడ నుండి బస్సు ఎక్కే క్రమంలో నా యొక్క పాసుపోర్టు ఎక్కడో పడిపోయినది.

పాసుపోర్టు నెంబర్:

**M 4585649**

దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పోలిమురి సురేష్,
తండ్రి పేరు నూకరాజు,
డోర్ నెంబర్ : 3-14,
ధర్మారాయుడుపేట గ్రామం,
రావాడ పోస్టు,
పరవాడ మండలం,
విశాఖపట్నం జిల్లా.
ఫోన్ నెంబర్ :

**8074708884**


## వృద్ధులకు కంటి పరీక్షలు

నాతవరం : మండల కేంద్రంలో నాతవరంలో వైయస్సార్ కంటి వెలుగు శిబిరంలో వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆప్తాలిమిక్ అధికారి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 60 ఏళ్లు దాటిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దృష్టి లోపాలను గుర్తించి సమస్య తీవ్రతను బట్టి కళ్లజోళ్లు, మందులు, శస్త్ర చికిత్స ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు.

# తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని ధర్నా



రాస్తారోకో చేస్తున్న జనసేన, బిజెపి, నాయకులు

నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గం మాకవర పాలెం, నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం మండలాలు, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో తొలగించిన వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు తక్షణమే పునరుద్ధరించాలని గురువారం గురువారం జనసేన, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ధర్నా నిర్వహించారు. ముందుగా శ్రీకన్య కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేసి అక్కడ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్య చంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నుల 50 శాతం తగ్గించాలని డిమాండ్ చేశారు. మాకవరపాలెం మండలం రాచపల్లి ఆన్‌రాక్ పరిశ్రమను తెరిచి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఇళ్ల స్థలాలు 3 సెంట్ల నుంచి 5 సెంట్లు ఇవ్వాలన్నారు. పోలవరం ఆగిపోవం వలన కరువు నుండి రైతులకు అండగా ఉండటానికి నాలుగు మండలాల రైతులకు ఏలేరు నీరు సాగుకి తక్షణం ఇవ్వాలన్నారు. అదే విధంగా తాండవ ముంపు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ బంగారు ఎర్రినాయుడు, బిజెపి నర్సీపట్నం అసెంబ్లీ కన్వీనర్ కాళ్ల సుబ్బారావు, నర్సీపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు యడ్ల గణేష్, జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్, నాతవరం బిజెపి నాయకులు లాలం వెంకటరమణారావు, ఎల్.విక్రమ్, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాట సమరయోధుడు కమిడి మృతి

యానాం : స్థానిక పరం పేట గ్రామానికి చెందిన స్వతంత్ర పోరాట సమరయోధుడు స్వర్గీయ కమిడి బుల్లి సాహెబ్ 99 గురువారం స్వగ్రామమైన పరం పేట ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. మృతుడు బుల్లి సాహెబ్ తెలిసినవారు ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ .స్వాతంత్ర పోరాట సమయంలో కమిడికి చదువులేనప్పటికీ అప్పటి స్వతంత్ర పోరాట యోధులు స్వర్గీయ దడాల రమణయ్య (రఫెల్ )తో కలిసి స్వతంత్ర సమరంలో పాల్గొని స్వతంత్రం కోసం పోరాటం చేశారని తెలిపారు. ఆయన మృతి పట్ల యానాంలో పలువురు ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నారు.

## గృహనిర్మాణ పనులు పై శిక్షణా కార్యక్రమం

### అనంతగిరి ఏఈఈ ప్రసాద్



గ్రామ వాలంటీర్లు, కార్యదర్శి లకు, డిజిటల్‌అసిస్టెంటు, వెల్ఫేర్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రం అనంతగిరిలో ఈరోజు గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్ ఆద్వర్యాన ఎమ్పిడీఓ కార్యాలయం లో జరిగింది గ్రామ వాలంటీర్లు, డిజిటల్ సిబ్బంది, వెల్ఫేర్ అధికారులకు శిక్షణా కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం లో ఇండ్లు కొలతలు బిల్లులు చేయడం పై వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైంది

**అనంతగిరి మాజీ ఎమ్పీటీసీ దీసరి గంగరాజు**



అనంతగిరి : అనంతగిరి మండలం లంగుపర్తి పంచాయతీ వెలగలపాడు. నేలపాలెం మెట్టు వలస ఎర్రమెటు. ఒనుకొండ గ్రామాప్రజలతో డి.గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రోడ్డు. మంచినీటి. చెక్ డ్యాం నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చెయడంలో ప్రభుత్వం విఫలం అయింది. మెట్టువలస. బొడ్డంగిరాయి చెక్ డ్యాం నిర్మా ణం చేపట్టినట్లు అయితే 500 ఎకరాల సాగుభూమిలో నీరు అందుతుంది 100 మంది ఆయకట్టుదారులు లబ్ధిపొందుతారు ఈ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కోరారు అనంతగిరి మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఎక్కువ మందిని గెలిపించి ప్రజాసమస్యలు పరిష్కరించడంలో తోడ్పటు అందించాలని కోరడం జరిగింది ఈకార్యక్రమంలో గిరిజన సంఘం. సీపీఎం నాయకులు ఎస్. కొండలరావు. వి. బుద్రయ్య. జన్ని. భీమన్న. మామిడి. గంగులు గిరిజనులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో వైఎస్ఆర్ కంటి వెలుగు



అనకాపల్లి : స్థానిక గవరపాలెం 25 వ వార్డులో పెదరామస్వామి కళ్యాణ మండపంలో అవ్వా తాత వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు వందమంది అవ్వాతాతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 25 మందికి సర్జరీ చేయాలని నిర్ధారించారు. మిగిలిన వారికి కళ్లద్దాలు మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరం వైసీపీ నాయకులు దాడి జయవీర్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరళ, ఎఎన్ఎం వాణి, వైసీపీ వార్డు ఇన్‌చార్జ్ కర్రి అప్పాజీ, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం ఎంపీ ఎంవివి.సత్యనారాయణను కోలా గురువులు, 24వవార్డు జోన్-3 టిఎల్‌ఎఫ్ వైసీపీ మహిళా అధ్యక్షు రాలు బెహరా వెంకటరత్నం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



భీమునిపట్నం :స్థానిక మునిసిపల్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు క్విజ్ పోటీలు నిర్వహించారు

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులకు మాతృభాష ఆవశ్యకత ను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. అలాగే ఎస్.వి.ఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి గ్లోరీ దయా కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృ ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఆవశ్యకతను ప్రాచీన తెలుగుభాష విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మహాశివరాత్రి సందర్భంగా నీలమ్మవేపచెట్టు అమ్మవారిని దర్శించుకున్న అమ్మ,నాన్న ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు, 29వవార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట వాసుదేవరావు దంపతులు. ఈ సందర్భంగా అన్నదానానికి నగదును విరాళంగా అందజేశారు.

### ఎట్టకేలకు అప్పన ఆలయానికి

# ట్రస్టు బోర్డ్ నియామకం

**బోర్డు లో సింహాచలం మహిళా సిరిపురపు ఆశా కుమారికి స్థానం**





సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అప్పన్న ఆలయానికి ఎట్టకేలకు ట్రస్టు బోర్డును ప్రభుత్వం నియమించింది ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీచేసింది. 16 మంది తో కూడిన ఈ బోర్డులో ఆలయ స్థాపకుని కుటుంబం నుంచి చైర్మన్ గా వ్యవహరించగా ఎక్స్ అఫిషియో మెంబరు గా ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి గోపాల కృష్ణమాచార్యులు వ్యవహరించ నున్నారు. ఈ సభ్యులు లో ఎస్‌టీ మహిళాకోటాలో సిరిపురపు ఆశా కుమారి స్థానం దక్కించుకోగా మిగతా సభ్యులు దాడి దేవి, వారణాసి దినేష్ రాజ్, నల్లమిల్లి కృష్ణారెడ్డి, జీమాధవి, గడ్డం ఉమా, రాగాల నరసింహారావు నాయుడు, దాడి రత్నాకర్, సూరిసెట్టీ సూరిబాబు, రొంగలి పోతన్న, సంచిత గజపతి రాజు, పద్మావతి, చెంద్రకళ, విజయ్ కె సొంది స్థానం సంపాదించుకున్నారు

# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ చేసిన సేవకు రుణపడి ఉంటాం

భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ చేసిన సహాయం నకు ఆయనకు రుణపడి ఉంటామనీ మండలం లోని,చిల్లపేట గ్రామ నివాసి సరగడ శివారెడ్డి చెప్పారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ

అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రి (సరగడ.వీరబాబు రెడ్డి) బి.నెగటివ్ బ్లడ్ అవసరం పడింది. అయితే ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ లాయర్, సంఘ సేవకులు కలిగొట్ల.శ్రీరామ్ మాకు బ్లడ్ కూపన్ ఇచ్చి మాకు సహాయం చేశారని అన్నారు. ఆయనకు మా యొక్క హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఆయన చేసిన ఈ మేలుకు మా కుటుంబం అంత జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు.


**IN THE HON'BLE COURT OF**
**THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A. 407/2019 in O.S. 1246/2019**

Between:
Sri Yalam Satyanarayana ...Petitioner / Plaintiff
And
Dr. Jakkula Ramesh & another ...Respondents / Defendants

**NOTICE IN AN APPLICATION UNDER ORDER-38 RULE-5 OF CPC**

To,
**Respondent No.1:**
**Dr. Jakkula Ramesh,** S/o. Subramanyam, Hindu, aged about 47 years, Civil Assistant Surgeon, D.No.50-102-17, Plot No.161, MIG, Lions Cancer Hospital Road, North Extension, Seethammadhara, Visakhapatnam-530013.

**Respondent No.2 :**
**Dr. Amalendu Muppala,** W/o. Sri Jakkula Ramesh, Hindu, aged about 42 years, Teacher, Rest-do-

Whereas the above named petitioner/plaintiff has instituted the above interlocutory application (I.A) against you for attachment of your property i.e. Flat No.4F/2 (South facing Flat) in the Apartment known as Bhagyavathi Enclave, D.No.55-43-79, Doctors Colony, Seethammadhara, Visakhapatnam. The said I.A. stands posted to **27-02-2020** in the above named Court.

Therefore you are hereby called upon to appear in the above named Court in person or by a pleader on **27-02-2020 at 10:30 A.M** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)

**I. CHINNA RAO**
Advocate
Visakhapatnam. Cell : 98497 64888



**IN THE HON'BLE COURT OF**
**THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S. 1246/2019**

Between:
Sri Yalam Satyanarayana ...Plaintiff
And
Dr. Jakkula Ramesh & another ...Defendants

**SUIT SUMMONS**

To,
**Defendant No.1:**
**Dr. Jakkula Ramesh,** S/o. Subramanyam, Hindu, aged about 47 years, Civil Assistant Surgeon, D.No.50-102-17, Plot No.161, MIG, Lions Cancer Hospital Road, North Extension, Seethammadhara, Visakhapatnam-530013.
**Defendant No.2 :**
**Dr. Amalendu Muppala,** W/o. Sri Jakkula Ramesh, Hindu, aged about 42 years, Teacher, Rest -do-

Whereas the above named plaintiff has instituted the above suit against you for recovery of an amount of Rs. 11,38,000/- with subsequent interest and costs based on a demand promissory note dated 01-12-2018 executed by both of you for an amount of Rs.10,00,000/- towards refund of the advance sale price collected by you from the above named plaintiff out of the transaction took place in respect of the plaint schedule property in the above suit. The said suit stands posted to **27-02-2020** in the above named Court.

Therefore you are hereby summoned to appear in the above named Court in person or by a pleader on **27-02-2020 at 10:30 A.M** to answer the same failing which the suit will be decided in your absence and disposed of exparte.

(By Order of the Hon'ble Court)

**I. CHINNA RAO**
Advocate
Visakhapatnam. Cell : 98497 64888


# సూపర్‌వైజర్ పోస్టుల్లో అంగన్వాడీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఖాళీలన్నీ భర్తీ చేయాలి : ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు బివి.రమణ**



మాట్లాడుతున్న ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు బివి.రమణ

విశాఖపట్నం : సూపర్‌వైజర్ పోస్టుల్లో అంగన్వాడీలకు 50 శాతం పోస్టులు కేటాయించి ప్రాధాన్యత ఇవ్వాలని అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా గౌరవ అధ్యక్షులు బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు.

గురువారం అల్లిపురంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ పి.కుమారి అధ్యక్షతన జరిగింది. ఖాళీలన్ని భర్తీ చేయాలని, సూపర్‌వైజర్ పోస్టుల్లో 50 శాతం అంగన్వాడీలకు కేటాయించాలని సమితి డిమాండ్ చేసింది. వేసవి సెలవులు ప్రభుత్వ పాఠశాలల్లో సమానంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ వర్కర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయాలు లేకుండా టీచర్లు విధులు ఎలా నిర్వర్తించగలరో తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు, జిల్లా కార్యదర్శి ఆర్.అనిత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.అనురాధ, జిల్లా లీడర్లు కె.కామేశ్వరి, పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుని దివ్య దర్శనమే మహాశివరాత్రి

## - శివజయంతియే గీతాజయంతి



విశాఖపట్నం : పరమశివుని దివ్య అవతరణయే మహాశివరాత్రి పర్వదినమని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె. రామేశ్వరి అన్నారు. గురువారం ఉదయం వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ - బ్రహ్మకుమారీస్ సంయుక్తంగా డాబాగార్డెన్స్, వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్‌లో మహాశివరాత్రి పర్వదినం తెలియజేసే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి పరమశివుని ఆవతరణ జరుగుతుందన్నారు. ఈ ఏడాది 84వ త్రిమూర్తుల మహాశివుని జయంతిని గణంగా నిర్వహిస్తుమన్నారు. శుక్రవారం ఉదయం 9 గం॥ల నుండి బీచ్‌రోడ్డులో పలు దేవుడు విగ్రహాలతో కూడిన తిరువీధి ఉత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సెంచురియన్ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మకుమారీస్ పెద్దఎత్తున దైవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి ఏటా కూడా క్రమం తప్పకుండా శివరాత్రి పర్వదిన వేడుకలు బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచ చరిత్ర, భూగోళ పరిస్థితులు ప్రతి 5 వేల సంవత్సరాలకు యధాతదంగా పునరావృతం అవుతాయన్నారు. లోకకళ్యాణార్థం నిర్వహించే ఇటువంటి కార్యక్రమాల్లో జర్నలిస్టులు కూడా పాల్గొని తమవంతు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్‌లు మట్లాడుతూ మహాశివరాత్రి గొప్పతనాన్ని తెలియజేశారు. అన్ని పండుగలు బ్రహ్మకుమారీస్ కలిసి జర్నలిస్టుల కోసం నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, దొండా గిరిబాబు, ఇరోతి ఈశ్వరరావు, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు శివలీల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుంచి అమర్‌నాథ్ దివ్యదర్శనం**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నుండి మూడురోజుల పాటు నేవల్ కోస్టల్ బ్యాటరీ వద్ద అమర్‌నాథ్ దివ్యదర్శనం ఏర్పాటుచేయడం జరిగిందని మహారాణిపేట బ్రహ్మకుమారీస్ ప్రతినిధి శివలీల తెలిపారు

. మూడురోజుల పాటు ఈ దివ్యదర్శనం పొందవచ్చునన్నారు. ఆధ్యాత్మిక చిత్రప్రదర్శన కూడా ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని కోరారు.

## నర్సీపట్నం వాకర్స్ క్లబ్ సభ్యులు శ్రమదానం



శుభ్రం చేస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

నర్సీపట్నం : మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహిని వద్దకు వచ్చే మహిళల కోసం నర్సీపట్నం వాకర్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్తరవాహినిలో మహిళలు స్నానం చేసిన తర్వాత దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను నిర్మించారు. అనంతరం ఉత్తరవాహిని పరిసరాలను శ్రమదానంతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులు ఎటువంటి ప్లాస్టిక్ వస్తువులను పదార్థాలను వాడవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు వరహాలనాయుడు, వుడా వెంకటేశ్వరరావు, బేరా చినబాబు, నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జనచైతన్యయాత్రలో ప్రజలు భాగస్వాములు కావాలి



**మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

సబ్బవరం : జగన్ ప్రభుత్వ అరాచకాలను ఎండ కట్టడమే జన చైతన్య యాత్రల ఏకైక లక్ష్యమని మాజీ మంత్రివర్యులు, మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ విధానాల వలన పెందుర్తి నియోజకవర్గం లో సబ్బవరం, పరవాడ, పెందుర్తి, మండలాలలో వేలాదిమంది పింఛన్లు రేషన్‌కార్డులు కోల్పోయి నిరాశ్రయులు ఉన్నారన్నారు . అర్హులైన నిరుపేదలకు పథకాలను రద్దు చేయడం అమానుషం అని అన్నారు. పేదల ఇళ్ల పట్టాల పేరుతో బలవంతపు భూసేకరణ జరుగు తోందని ఆరోపించారు. జనచైతన్య వేదిక గా ప్రజల ముంగుటకు వెళ్లి వారి సమ స్యలు తెలుసుకుని వారికి బాసటగా నిలుస్తామన్నారు, జన చైతన్య యాత్రలో భాగంగా గ్రామాలలో సదస్సులు పెట్టి ప్రజలను చైతన్య పరచాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో కొటాన అప్పారావు, బర్ని కాన సాయినాథ రావు, గండి దేముడు బాబు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గవర అప్పారావు, దొడ్డు ప్రకాష్, మళ్ళ ముత్యాలు, గండి ముత్యాల నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, పెందుర్తి నియోజకవర్గం స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రాభిషేకంకి భువికి దిగివచ్చిన కైలాసనాథుడు

## - శివనామ స్మరణతో మార్మోగిన ద్వారాకనగరం - రుద్రాభిషేకం చూసి పులకించిన భక్తులు



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ : మహాశివరాత్రి పురస్కరించుకొని జోగంపేటలో గల ద్వారకానగరంలో మహ దేవుడికి రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతమంతా శివనామస్మరణతో మార్మోగింది. మట్టితో తయారు చేసిన పార్థివ లింగానికి విభూది, చందనం, పసుపు, కుంకుమ, సుగంధద్రవ్యాలు, పంచలోహాలు, పళ్లరసాలు అయిన అరటి, ద్రాక్ష, యాపిల్, కమలాలు తదితర పళ్ల రసాలు, చామంతులు, గులాబీలు, కొండమల్లెలు, సన్న జాజులు తదితర పుష్పాలతో పాలు, పెరుగు పంచదార అభిషేక ద్రవ్యాలుతో శివుడికి మహ రుద్రాభిషేకం కార్యక్రమంను బైపురెడ్డి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం బైపురెడ్డి సురేష్‌నాయుడు, పూజ కార్యక్రమం జరిపించిన మలిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ శివుడికి పూజ చేయడం వల్ల ఎంతో మేలు అని, ఆయన అనుగ్రహం వలనే సుఖశాంతులు, అష్టఐశ్వర్యాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి భక్తి కార్యక్రమాల వలన విశ్వమంత శాంతిస్తుందని ఆయనన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని కాపాడుతూ హిందువుగా కొనసాగాలని ఆయనన్నారు.

ఈ కార్యక్రమంలో ద్వారకానగరం శివ భక్తులు, పాత మల్లంపేట మాజీ సర్పంచ్ లెక్కల సత్యనారాయణ, రాయపురెడ్డి శివ, మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాలు మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణము ఆపాలి

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిల్లో సురేంద్ర**



అనంతగిరి : పంటపొలాలు మీదుగా బైపాస్ రోడ్ డిజైన్ మార్చాలి. పాత రోడ్డు మీదుగానే బైపాస్ రోడ్డు నిర్మించాలి.గ్రామసభ ఆమోదముతోనే భూసేకరణ చేయాలి. గురువారం అరకువేలికు చెందిన రైల్వే రిక్వెస్ట్ స్టేజి కు చెందిన పిటిజి కోలని వాసులు బైపాస్ రోడ్ వలన 70 కుటుంబాలు నివసిస్తున్న పిటిజి కోలని పూర్తిగా తొలగించాల్సి ఉంటుంది. హైవే డిజైన్ మార్చాలని ఈరోజు అరకు తహసిల్దార్‌కి ఫిర్యాదు చేయడమైనది. కేంద్రప్రభుత్వం నిర్మిస్తున్న బైపాస్ రోడ్ బల్లుగుడా దిగువ నుండీ వయా బోసుబేడ, బెంజిపూర్, పానిరంగిని, రవ్వాలగూడా, లిట్టిగుడా,ఆర్ డుంబ్రిగుడా, సరబాగుడా, కంతబౌన్సుగుడా, ఎండపల్లివాల్స రైల్వేస్టేషన్ క్రిందనుండీ అరకు సంత వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు వలన సుమారు 250 మంది రైతుల భూములు సుమారు 600 ఎకరాలు పైబడి నష్టపోతున్నారు.చట్ట ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో భూసేకరణ చెయ్యాలంటే గ్రామసభ ద్వారా ప్రజల ఆమోదం తీసుకోవాలని, రాజ్యాంగములోని ఆర్టికల్ 21 ప్రకారము జీవించేహక్కులేకుండా భూసేకరణ చేసిగిరిజనులకు అన్యాయము చేస్తున్నారు. గ్రామసభ ఆమోదం లేకుండా చట్ట వ్యతిరేకంగా భూసేకరణ చేయడాన్ని సీపీఎం రాష్ట్రకమిటి సభ్యులు కిల్లోసురేంద్ర తీవ్రంగా విమర్శించారు.2013 భూసేకరణ చట్టప్రకారం భూసేకరణ చెయ్యాలని డిమాండ్ చెయ్యడమైనది. పచ్చని పంటపొలాలు మీదుగా వచ్చే బైపాస్ డిజైన్ మార్చాలని,బల్లుగుడా నుండి అరకు మీదుగా పాత రోడ్ మీదుగా బైపాస్ రోడ్ నిర్మించేవిదంగాచార్యలు తీసుకోవాలని అరకు తహశీల్దార్ గార్కి ఈరోజు పిటిజి కొలని వాసులతో కల్సి పిర్యాదు ఈవ్వడమైనది.ఈకార్యక్రమంలో గ్రామస్తులు.యెస్.ప్రభుదాస్. జె.నూతన ప్రసాద్,గిరిజనసంగం నాయకులు.కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్4న అంగరంగ వైభవంగా అప్పన్న వార్షిక కల్యాణోత్సవం

**- ఉత్తర రాజగోపురం వద్ద కళ్యా వేదిక**
**- అన్ని శాఖల అధికారులుతో ఈఓ సమీక్షా సమావేశం**



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారికి జరిగే ప్రధాన ఉత్సవాలలో ఒకటైన వార్షికకళ్యాణఉత్సవం ఏప్రిల్ 4 వ తేదీన అంగరంగవైభవంగానిర్వహించనున్నట్టు ఈఓ ఎం వేంకటేశ్వర రావు గురువారం సింహగిరి పై కళ్యాణ మంటపం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపారు. అంతే కాకుండా కళ్యాణ వేదికను కూడా న ృసింహ మండపం నుంచి పూర్వం నిర్వహించే ఉత్తర రాజగోపురం ఎదురుగా గల కాళీ స్థలం లో నిర్వహించనున్నట్టు స్వామి వారి రధోత్సవం వైభవంగా నిర్వహించ నున్నట్ట తెలిపారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ శానిటరీ ఇతర శాఖా అధికారులతో చర్చించి నివేదికలు సిద్ధం చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ స్వామి వారి కల్యాణోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్టు సామాన్య భక్తులుకు కళ్యాణం కనులారా వీక్షించేట్టు కళ్యాణ వేదిక ను సుందరంగా తీర్చిదిద్దనున్నట్టూ ఈఓ తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఈ మల్లేశ్వరరావు డీఈ రమణ కోటేశ్వరరావు, ఏఈఓ పులి రామారావు సుపెర్డేంట్ రమణ దాసరి బంగారు నాయుడు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గాలమ్మ తిరువీధి ఉత్సవం



పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ తిరువీధి ఉత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు మంగళ వాయిద్యాల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. శ్రీ అమ్మవారిని పూర్ణామార్కెట్ పరిసర ప్రాంత వీధుల్లో ఊరేగించారు. ఆలయ ఈవో కే. శిరీష, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు, శనివారం జాతరను ఘనంగా నిర్వహించడం జరుగు తుందని ఈవో తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై జాయింట్ కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష లు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు పకడ్బందీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని, సమన్వయంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఆయన సమీక్షించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఆయన రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పని చేస్తున్నదని, అందులో భాగంగా పరీక్షలను లోపరహితంగా నిర్వహించాలని తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నా మని తెలిపారు. థియరీ పరీక్షల సందర్భంగా కూడా ఉన్నత స్థాయి అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేస్తారని తెలిపారు. మార్చి నెల 4వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచినీటి వసతి, పారిశుధ్య సదుపాయం కల్పించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లను కోరారు. పరీక్ష హాలులో సరైన గాలి, వెలుతురు ఉండేలా చూడాలని తెలిపారు. సీసీ కెమెరాలను అమర్చి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. నగర పరిధిలో జి వి ఎం సి మంచినీటి సరఫరా చేయాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ జిల్లాలోని 109 పరీక్షా కేంద్రాలలో అత్యవసర సందర్భాలలో ప్రాథమిక చికిత్స అందించగలిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆర్టీసీ సంస్థ నగరంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ, ఏజెన్సీ ప్రాంతంలోనూ విద్యార్థులు ఉదయం 7 గంటల నుంచి 109 పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకునే విధంగా బస్సులను నడపాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీలో కొయ్యూరు, కేడీపేట లలో తగినన్ని బస్సులు అందుబాటులో ఉంచాలని కోరారు. పరీక్ష అనంతరం కూడా విద్యార్థులు తిరిగి ఇళ్లకు సురక్షితంగా చేరుకునే విధంగా బస్సులను నడపాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని డిఆర్‌ఓ ను కోరారు. పోలీస్ శాఖ ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకు వెళ్లేటప్పుడు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అవసరమైనంత మంది ఇన్విజిలేటర్ల ను కేటాయించాలని డిఈవో ను కోరారు. పరీక్షల సమయంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా శ్రద్ధ వహించాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులను కోరారు. ప్రతిరోజు పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సత్వరమే స్పీడ్ పోస్ట్ చేయడానికి పోస్టల్ శాఖ అధికారులు సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్ బోర్డు ఆర్ ఐ ఓ బి. సుజాత, డి వి ఈ ఓ ఏం వి ఎన్ పాత్రుడు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు ఎం. జగన్నాధ రావు, పి. మురళీధర్ రావు, పి వి ఎన్ మూర్తి, రెవిన్యూ, పోలీసు, వైద్య, ఆరోగ్య శాఖ, పాఠశాల విద్యాశాఖ, ఈపీడీసీఎల్, ఆర్టీసీ, జీవీఎంసీ, పోస్టల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీచ్, గ్రంథాలయం వద్ద మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ద్వాదశ లింగాలు బ్రహ్మ కుమారీస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిని భీమిలి ఇంచార్జ్ .ముత్తంశెట్టి మహేష్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మెడికల్ కాలేజీ విద్యార్థులు



భీమునిపట్నం : సంగివలస అనిల్ నీరుకొండ హాస్పటల్ లో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్థాపించి వంద సంవత్సరాలైన సందర్భంగా రక్త దాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించారు ఇందులో ఎన్ ఆర్ ఐ మెడికల్ కాలేజీ విద్యార్థులు అరవైమంది రక్తదానం చేసారు. అనిల్ నీరుకొండ సొసైటీ ట్రెజరర్ నవీన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇరవై సార్లు రక్తదానం ఇచ్చానని ప్రతీ విద్యార్థి కనీసం సంవత్సరానికి ఒక్క సారైనా రక్థదానం చేస్తే ప్రాణ దాతలు అవుతారని ఆది ప్రతీ విద్యార్థి బాధ్యత గా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అనిల్ హాస్పటల్ సూపరెండెంట్ డాక్టర్ కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ ప్రక్రియ పూర్తిచేయాలి: కలెక్టర్ మురళీధర్ రెడ్డి



కాకినాడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉగాది నాటికి ఇళ్ల పట్టాల పంపిణీలో భాగంగా గుర్తించిన భూముల్లో లే అవుట్‌ల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టర్ తన కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లాలో ఇళ్ళ పట్టాల పంపిణీపై చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ చిన్న సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అనవసరపు జాప్యం లేకుండా సజావుగా పరిష్కరించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన స్థలాల్లో ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధిచి పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు.తదనుగుణంగా క్షేత్రస్థాయిలో లే అవుట్ పనులు చేట్టాలన్నారు. ప్రభుత్వ భూముల్లో స్థలల చదునుకు కావలసిన గ్రావెల్‌ను సమీపంలోని క్వారీల ద్వారా సీనరేజి చెల్లించే విధంగా భూ చదును పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.క్షేత్ర స్థాయిలో పొజిషన్ పట్టాకు దరఖాస్తు చేసే వారికి వెంటనే మంజూరు చేసే విధంగా తహాశీల్దార్లపై ఆర్డీఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఏమైనాఉంటే తమ దృష్టి తీసుకురావాలని తక్షణం వాటిని పరిష్కరించే విధంగా తమ వంతు సహకారం వుంటుందని అధికారులకు కలెక్టఱ్ మురళీధర్ రెడ్డి తగు సూచనలు చేసారు. ఈసందర్భంగా కాకినాడ, రామచంద్రాపురం ఆర్డీవోలె,ఎజి.చిన్ని కృష్ణ, వి.గణేష్ మాట్లాడుతూ తమ పరిధిలోని భూముల్లో లే అవుట్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు. అదేవిధంగా అవసరమైన చోట్ల జంగిల్ క్లీరియన్స్ పనులు చేపడుతున్నట్లు కలెక్టకు వివరించారు.ఈ సమావేశంలో జెసి-2జి.రాజకుమారి, గుడా వీసీఎం. అమరేంద్రనాధ్,పంచాయితీ రాజ్ ఎస్ఈ.నాగరాజు,హౌసింగ్ పిడి.ప్రసాద్,డ్వామా పిడి శ్యామల,ఏడి మైన్స్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జేవీడిపై అవగాహన సదస్సు



కాకినాడ : జగనన్న విద్యా దీవెన, ఉపకార వేతనాలు తదితర అంశాలపై కాకినాడ అంబేద్కర్ భవన్‌లో గురువారం అవగాహనా సదస్సు జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ లక్ష్మి దేవి సారధ్యంలో పలువురు అధికారులు అవగాహన కల్పించారు.జిల్లాలో ఇటీవల గ్రామ సచివాలయాలలో నూతనంగా నియమింపబడిన సచివాలయం విద్యా సంక్షేమ సహాయకులకు, జగనన్న విద్యా దీవెన,జగనన్న వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ ,తదితర అంశాలపై వివరణ ఇచ్చారు. పలువురు తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## గున్నేపల్లి అగ్రహారంలో విద్యపై అవగాహన



అమలాపురం: ఏలీమ్ బిఇడి విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్ళి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మధ్యలో బడి మానివేసిన విద్యార్థులను గుర్తించాలని, వాటికి కారణాలు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ మెండి శ్రీనివాసరావు, బి చంద్రశేఖర్‌ల అధ్వర్యంలో అగ్రహారంలో గురువారం పర్యటించారు. అందరికి విద్య యొక్క ప్రాముఖ్యత వయోజన విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే చిన్న పిల్లలకు పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులను, ప్రతీ ఇంటికి పోషక విలువలతో కూడిన ఆహారం అందజేయాలని, అప్పుడే విద్యార్థులు చక్కని విద్యను విద్యార్థులు గ్రహించగలరని వాలంటీర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం రాంబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి గ్రామ వాలంటీర్లకు కిశోర వికాసంపై శిక్షణ

అమలాపురం: అమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమలాపురం మండలంకు చెందిన గ్రామ వాలంటీర్లు మరియు మహిళా సంరక్షణ కార్యదర్శులకు శనివారం ఉదయం 9 గంటలకు అమలాపురం బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో మండల స్థాయి కిశోర వికాసంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అమలాపురం సమగ్ర శిశు సేవా పథక అధికారిణి ఐ విమల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ శిక్షణా కార్యక్రమంలో మండల స్థాయి కమిటీ సభ్యులైన సిడిపిఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖాధికారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వైద్యాధికారులు, స్టేషన్ ఆఫీసర్లు, లాయర్లచే శిక్షణ ఇవ్వడం జరుగతుందని సిడిపిఓ తెలిపారు. శిక్షణ తీసుకున్న గ్రామవాలంటీర్లు, మహిళా సమాఖ్య కార్యదర్శులు పాఠశాలల్లోని 6వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కిశోర వికాసంలోని బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల అక్రమ రవాణా నిర్మూలనపై వేధింపులు , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తారని సిడిపిఓ విమల తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ వికలాంగుల వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు 5 వీల్ చైర్లు బహుకరణ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానమునకు దర్శనార్థం విచ్చేయు వృద్ధులు మరియు వికలాంగుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ వికలాంగుల వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కాకినాడ వారు 5 వీల్ చైర్స్ డొనేషన్ గా దేవస్థానమునకు బహుకరించారు.

## ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంఇఓ విమల కుమారి



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గరువు జాంబవులపేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కెజి పిఇ బేసిన్ ఒయన్‌జిసి చెన్నై అండర్ సిఎస్ఆర్ ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు మంజూరైన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను మండల విద్యాశాఖాధికారిణి శ్రీమతి డి. విమల కుమారి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంఇఓ విమలకుమారి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో నీరు ఉప్పుగా ఉంటుందని, ఈ ఆర్ఓ ప్లాంట్ నీరు చాలా రుచిగా శుభ్రంగా ఉంటుందని, ఇక్కడి పిల్లలకు చాలా అవసరమని, ఈ ప్లాంట్ రావడానికి కృషి చేసినవారికి, ఒయన్‌జిసి వారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్యాక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ వి శ్రీనివాసరావు, సిఆర్‌పి నాగన్న, ప్రధానోపాధ్యాయులు ఎన్ రవికుమార్ ఉపాధ్యాయులు బాలాజీ, పేరెంట్ కమిటీ సభ్యులు చొల్లంగి రాజా రమేష్, ఎండిఎం నిర్వాహకురాలు చొల్లంగి చంద్రావతి, వైస్ ఛైర్మన్ లంక లక్ష్మీ దుర్గ, అభివృద్ధి కమిటీ సభ్యులు నేదునూరి సూరిబాబు, నేదునూరి సుందరరావు, ఆశా వర్కర్ లంక కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన ఐటిఎస్ ట్రాయ్ అడ్వైసర్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఐటిఎస్ ట్రాయ్ అడ్వైసర్ ఎ.మునిశేఖర్ కుటుంబ సభ్యులతో శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఆలయ పర్యవేక్షణ అధికారి పోల్నాటి.లక్ష్మీనారాయణ శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో టెలికాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న రావులపాలెంటో యోగాసన పోటీలు-శ్రీనివాస్



అమలాపురం: ప్రతీ విద్యార్థులు యోగాసనాలు నేర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఇంటర్నేషనల్ యోగా జడ్జి రాష్ట్రపతి అవార్డు గ్రహీత మోటూరి భైరవస్వామి పేర్కొన్నారు. శ్రీ గోపాలకృష్ణ గోఖలే మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యోగా పోటీలు గురువారం జరిగాయి. న్యాయనిర్ణేతలుగా ఇంటర్నేషనల్ యోగా జడ్జి రాష్ట్రపతి అవార్డు గ్రహీత మోటూరి భైరవస్వామి వ్యవహరించారని శ్రీస్వామి వివేకానంద యోగాశ్రమం, కొత్తపేట యోగా గురువు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్ ఎం పిఎస్ శిరోమణి, భైరవ స్వామిల చేతులు మీదుగా సర్టిఫికేట్ అందజేశారు. విజేతలుకు 23వతేదీన రావులపాలెంలోని సిఆర్‌సిలో జిల్లా యోగాసన పోటీలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందిచాలి - కరెళ్ళ.గణపతిరావు



అన్నవరం/తొండంగి.... తూ.గో.జిల్లా తొండంగి మండల బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సర్వసభ్య సమావేశం గురువారం ఒంటిమామిడి నందు ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సంఘ రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ. గణపతిరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రతీ ఒక్కరు ఫస్ట్ ఎయిడ్ %డ% హోమ్ నర్సింగ్ శిక్షణ పొంది ఉండాలని, ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందిచాలని, మెరుగైన వైద్య సేవలకు దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రి లకు పంపించాలని, సేవా ద ృక్పథంతో వైద్య సేవలు అందిచాలని సభ్యులకు తెలియజేసారు, ముఖ్యంగా సుమారు ఆరు దశాబ్దాలుగా అనుభవ ప్రాతిపదికన మారుమూల పల్లే ప్రాంతలలో డాక్టర్ లు అందుబాటులో లేని ప్రదేశాలలో వైద్య వ ృత్తి నే జీవనాధారం బ్రతుకుతున్న మాకు ఇంతవరకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మాకు చేరటంలేదని,గ్రామీణ వైద్యులకు ఏరకమైన గుర్తింపు లేదని అన్నారు.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గ్రామీణ వైద్యులకు 429 జిఓ విడుదల చేసి శిక్షణ ఇప్పించారు కాని మహానేత మరణానంతరం తదుపరి వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులను పట్టించుకోకుండా ఆ జిఓ ను రద్దు చేయడం జరిగింది.కావున నేటి ప్రభుత్వంలో వారి కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆ జిఓ ను పునరుద్దరించి గ్రామీణ వైద్యుల చిరకాల కోరిక నెరవేర్చాలని రాష్ట్ర ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య డిమాండు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సంఘ రాష్ట్ర సెక్రటరీ పదిలం.బెన్నబాబు,అభివ ృద్ధి కమిటీ చైర్మెన్ మల్లాడి.ఈశ్వరరావు,తొండంగి మండల ప్రెసిడెంట్ వెంకట్రావు,విశాఖపట్నం జిల్లా సెక్రటరీ సత్యనారాయణ,తూ.గో.జిల్లా వైస్ ప్రెసిడెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు సిద్ధం



విశాఖపట్నం: శివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు సిద్ధం ముత్వ సిద్ధమైన ఓఎల్టీ క్వార్టర్స్ శివాలయం మహాశివరాత్రి సందర్భంగా జ్ఞానాపురం, అల్లిపురం ప్రాంతాల్లోని శైవక్షేత్రాలు సిద్ధం చేశారు. అల్లిపురం డిఎల్ పి క్వార్టర్స్ వరసిద్ధివినాయక భవాని శంకర దేవాలయం,వైరస్ కాలనీ ఉమాశంకరాలయం, జ్ఞానాపురంలోని శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలకు బారీగా ఏర్పాటు చేస్తున్నారు.

శివరాత్రి పర్వదినం కావడంతో అదికంగా భక్తులు తాకిడి ఉంటుంది. అందుకు అను గుణంగా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేసినట్టు దాసానసత్యనారాయణ తెలిపారు. ఆ లాగే ఆలయంలో విఘ్నేశ్వర స్వామి, రాజరాజేశ్వరీ అమ్మవారు, సుబ్రమణ్యస్వామి. అయ్యప్ప స్వామి వారి ఉపాలయ యాలు కొలువుదీరి ఉన్నాయి. ఆయా ఆలయాలకు కూడా భక్తుల సౌకిడి ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉదయం రుద్రాభిషేకం క్షీరాభిషేకాలు,సాయంత్రం రుద్రహోహం జరపనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అలానే వైరస్ కాలనీ ఉమాశంకరాలయంలో విశేష అభిషేకాలు, అర్చనలు జరుపను

## ఉమా రుద్ర కోటేశ్వర స్వామి సన్నిధిలో ఆర్జేసి త్రినాధరావు పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి,ఆర్జేసి వి.త్రినాధరావు గురువారం ఉమారుద్రకోటీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కమిషనర్ వై.భద్రజి మరియు పర్యవేక్షకులు డి.వి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "మహావైకుంఠనారాయణ యాగం" నిర్వహణకు 25 బస్తాలు బియ్యం బహుకరణ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న"చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్వి భూతి మహావైకుంఠనారాయణ యాగం"నిర్వహి ంచుటకు గాను పెద్దాపురం శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్ అధినేత వల్లూరి సూర్య ప్రకాశరావు శ్రీ స్వామివారి మహానివేదన కు, హవిస్సు మరియు ఋత్విక్కుల భోజనముల నిమిత్తం 25 బస్తాలు



బియ్యం విరాళముగా ఇచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలియజేసారు.

## వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో న్యాయం చేయాలి

అమలాపురం: వికలాంగ మహాసంఘటన్ మరియు అమలాపురం పట్టణ వికలాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎర్రవంతెన వద్ద గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిమ్మకాయల సురేష్ పాల్గొని అధ్యక్షత వహించారు.

మధర్ థెరిస్సా వికలాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి మోటూరి వెంకటేశ్వరరావును అమలాపురం మండల జనసేన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల్లో గత ప్రభుత్వం 52 సంవత్సరాలకు పోస్టులు భర్తీ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం 44 సంవత్సరాలకు భర్తీ చేస్తున్నారని, దీనివల్ల సీనియార్టి, వయస్సు 44 దాటిన వారికి అన్యాయం జరుగుతుందన్నారు.

గతంలో విధంగా పోస్టులు భర్తీ చేయాలని సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నాగవరపు పరశు రాముడు, దొడ్డిపట్ల శ్రీనివాసరావు, చిక్కాల రవిశంకర్, సుంకర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రముఖ ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం పాలక మండళ్లను నియమించింది. విజయవాడ, సింహాచలం, ద్వారకా తిరుమల ఆలయాలకు పాలక మండళ్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు వెలువరించింది. ప్రిన్సిపల్ కార్యదర్శి ఉషారాణి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. పాలకమండళ్లలో పదహారుగురు చొప్పున సభ్యులను నియమించారు. మూడు ఆలయాల్లోని ప్రధాన అర్చకులు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సింహాచలం, ద్వారకా తిరుమలలో వ్యవస్థాపక కుటుంబ సభ్యులు చైర్మన్‌గా వ్యవహరిస్తారని వెల్లడించింది. దుర్గ గుడి పాలక మండలి చైర్మన్‌గా పైలా సోమినాయుడును ఎన్నుకునే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ మేరకు ఆలయాల పాలకమండళ్లలో మహిళలకు పెద్దపీట వేశారు.

**సింహాచలం: లక్ష్మీనరసింహ దేవస్థానం పాలక మండలి సభ్యులు**

1. వ్యవస్థాపక కుటుంబ సభ్యులు (చైర్మన్)
2. దాడి దేవి
3. వారణాసి దినేశ్‌రాజ్
4. నల్లమిల్లి కృష్ణారెడ్డి
5. జి. మాధవి
6. గడ్డం ఉమ
7. రాగాల నరసింహారావు నాయుడు
8. దాడి రత్నాకర్
9. సూరిశెట్టి సూరిబాబు
10. రంగాలి పోతన్న
11. సంచిత గజపతిరాజు
12. దొనకొండ పద్మావతి
13. నెమ్మాడి చంద్రకళ
14. సిరిపురపు ఆశాకుమారి
15. విజయ్ కే. సోంధి
16. గొడవర్తి గోపాల కృష్ణమాచార్యులు (ప్రధాన అర్చకుడు)




## వరుణ్ నెక్సాలో సరికొత్త బిఎస్ ఇగ్నిస్ మోడల్ ఆవిష్కరణ



విశాఖపట్నం: భారత్‌లో అత్యధిక కార్లను ఉత్పత్తి చేస్తూ, అత్యద్భుతమైన విక్రయాలను అందుకుంటున్న సంస్థ మారుతి సుజుకి వారి సరికొత్త బిఎస్ 6 ఇగ్నిస్ మోడల్‌ను నేడు వరుణ్ నెక్సా, దసపల్లా హిల్స్ షోరూంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింబయాసిస్ టెక్నాలజీస్, సి.ఇ.ఓ. ఓ. నరేష్ కుమార్, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, మేనేజింగ్ డైరక్టర్ వరుణ్ దేవ్, మారుతి సుజుకి టెరిటరీ సేల్స్ మేనేజర్ అమన్ మల్హోత్రా పాల్గొన్నారు. మొదటి కొనుగోలుదారు రమేష్‌కి వాహనాన్ని అందించారు.

ఈ సందర్భంగా ప్రభుకిషోర్ మాట్లాడుతూ సరికొత్త ఇగ్నిస్ మోడల్ బిఎస్ 6 ప్రమాణాలను అనుగుణంగా రూపొందించారని, అత్యాధునిక హంగులు, ప్రత్యేకతలు, ఫీచర్లు ఇందులో పొందుపరిచారని తెలిపారు. సిగ్మా, డెల్టా, జెటా మరియు ఆల్ఫా అనే నాలుగు ట్రిమ్స్ లో ఇది లభిస్తుందని తెలుపారు. 5 స్పీడ్ ట్రాన్స్ మిషన్ మాన్యువల్ విభాగంలో 4 మోడల్స్, ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ విభాగంలో 3 మోడల్స్ లభిస్తున్నాయని, దీని ప్రారంభపు ధర రూ.4.89 లక్షలుగా తెలిపారు.

సరికొత్త బిఎస్ 6 ఇగ్నిస్ 1.2 లీటర్ పెట్రోల్ ఇంజన్‌తో, 83 బిహెచ్ పి పవర్, 113 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. స్మార్ట్ ఐ ప్లే ఇన్ఫోటెయిన్ మెంట్ సిస్టమ్, యాపిల్ కార్ డిస్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ కమాండ్, మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్ లాంటి ప్రత్యేకతలు ఇందులో పొందుపరిచారు.

ఈ కార్యక్రమంలో వరుణ్ వైజాగ్ నెక్సా బిజినెస్ హెడ్ శ్రీకాంత్, నెక్సా సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదీప్ రాజు జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు



సబ్బవరం : మండల కేంద్రంలోని నేడు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యుడు అన్నంరెడ్డి అదీప్ రాజు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మండల వైయస్‌ఆర్ సీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము, మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు తుంపాల అప్పారావు వేదిక స్థలాన్ని పరిశీలించారు. ఈ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 21వ తేదీన ఉదయం 8 గంటల నుండి జిల్లాస్థాయి బాలుర కబాడీ, వాలీబాల్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10,000 రూపాయలు, ద్వితీయ 8,000, తృతీయ 5,000, నాలుగో బహుమతి 3,000 రూపాయలు చొప్పున బహుమతి ప్రధానం చేస్తారని తెలియజేశారు. అదే రోజు సాయంత్రం జరిగే జన్మదిన వేడుకలు సభావేదికపై విజేతలకు బహుమతులతో పాటు అదీప్ రాజు బర్త్‌డే కేక్ కటింగ్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి మొత్తంశెట్టి శ్రీనివాసరావు, ద్రోణంరాజు శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. పెందుర్తి నియోజకవర్గం వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, గొర్లి ఉమామహేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ సురేష్, కోటాను వెంకటరమణ, గోర్లి అచ్చెన్నాయుడు, కర్రి బాబు, పల్లా కృష్ణ, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, సబ్బవరపు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.













VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com